Vist us @ www.sooryasena.com

RNI.No.: TELTEL/2023/85598

# సూర్యసేన

మా అక్షరం ప్రజల మార్పు కోసం

తెలుగు దిన పత్రిక

Published from: Nalgonda - Hyderabad - Warangal - Khammam - Karimnagar - Mahabubnagar - Vijayawada - Guntur - Kurnool

ఆదివారం SUNDAY || 22.12.2024 || నల్గొండ NALGONDA || సంపుటి (Volume): 2 సంచిక (Issue) : 144 || పేజీలు (Pages) : 8 వెల (Rs.) : 2/- || ఎడిటర్: పాల్వాయి జానయ్య Editor: Palvai Janaiah




### స్విస్ బ్యాంకుకు అప్పు ఇచ్చే స్థాయిలో

## బిఆర్ఎస్ వాళ్లు ఉన్నారు

హైదరాబాద్ డిసెంబర్, 21 (సూర్యసేన ప్రతినిధి): రైతులను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతు భరోసా విధివిధానాలపై అసెంబ్లీలో జరిగిన స్వల్పకాలిక చర్చలో రేవంత్ మాట్లాడారు. రైతులను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం ముందు ఉంటుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రైతుబంధు అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించింది. సాగులో లేని భూములకూ రైతుబంధు ఇచ్చారని, దీని ద్వారా రూ.22,600 కోట్ల బడాబాబులకు లబ్ధి చేకూరిందన్నారు. రియల్ ఎస్టేట్, పారిశ్రామికవేత్తలకూ రైతుబంధు ఇచ్చారన్నారు. రాళ్లకు, గుట్టలకూ రైతుబంధు ఇద్దామా? అని తెలంగాణ రైతులను అడిగారు. రైతు భరోసాపై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని, రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చేందుకు రైతు భరోసా తీసుకొచ్చామని. రైతు భరోసా అమలు చేయడానికి సభ్యులంతా సలహాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. తెలంగాణపై రూ.6.70 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శ్వేతపత్రం విడుదల చేశారని, ఆరోగ్యశ్రీ, ఫీజురీయింబర్స్‌మెంట్, ప్రాజెక్టుల పెండింగ్ బిల్లులు కలిపి రూ.40వేల కోట్లపైనే ఉన్నాయన్నారు. సభలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు బాధ్యత లేకుండా వ్యవహరించడం సరికాదన్నారు. బిఆర్ఎస్‌కు ప్రతీది వ్యాపారమైందని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ చేసిన రుణమాఫీ వడ్డీకే సరిపోయిందని అసలు అలాగే ఉండిపోయిందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. స్విస్ బ్యాంకుకు కూడా అప్పు ఇచ్చే స్థాయిలో బిఆర్ఎస్ వాళ్లు ఉన్నారని, బిఆర్ఎస్ నాయకులు తలుచుకుంటే తెలంగాణపై ఉన్న రూ.7 లక్షల కోట్లు కూడా చెల్లించగలరని విమర్శలు గుప్పించారు. తెలంగాణ సంపద అంతా బిఆర్ఎస్ నాయకుల చేతుల్లోకి వెళ్లిందన్నారు. ఎఫ్ఇఒ సిఇఒ ఇక్కడ భూమి కొంటే కూడా ఆయనకు రైతు భరోసా ఇవ్వాలా? అని బిఆర్ఎస్ ఎంఎల్ఎలను రేవంత్‌రెడ్డి అడిగారు. కొడంగల్ ప్రజలకు నా చర్మం ఒలిచి చెప్పులు కుట్టించినా తక్కువేనన్నారు.

### అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతలకు....

## సీఎం రేవంత్ వార్నింగ్



హైదరాబాద్ డిసెంబర్, 21 (సూర్యసేన ప్రతినిధి): తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు. లగచర్ల ఘటనపై అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ.. "కొడంగల్ ప్రజలకు నా జీవితాంతం ఏం చేసినా తక్కువే. స్వాతంత్ర్యం వచ్చాక కొడంగల్ నుంచి ఒక్కరూ మంత్రి కాలేదు. నాకు సీఎంగా అవకాశం వచ్చింది. కొడంగల్ నియోజకవర్గంలో చదువుకున్న వాళ్లకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని నేను అనుకోవడం తప్పా. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌కు కూతవేటు దూరంలో ఉన్న ముచ్చర్లలో ఫార్మా సిటీ పెట్టడం తప్పు కాదు. సాగు, త్రాగు నీరు లేని చోట భూములు తీసుకుంటే తప్పా. నాలుగు గ్రామాల్లో భూసేకరణ చేసి కంపెనీలు తేవాలని అనుకున్నా. కోట్ల రూపాయలు పంపించి, మందు తాగించి దాడులు చేయించారు. అధికారులు వెళ్తే రాళ్లు, రప్పలతో దాడులు చేయించారు. కొడంగల్‌లో కంపెనీలు పెట్టొద్దా, ఉద్యోగాలు ఇవ్వవద్దా, మెడికల్ చదువులు వద్దా. అభివృద్ధికి అడ్డుపడితే తొక్కుకుంటూ పోతా అని అందుకే అంటున్నా. అన్నీ వద్దు అన్నాక అభివృద్ధి పథంలో నడిపించడం ఎట్లా సాధ్యం అవుతుంది. దొంగలకు సద్దులు మోస్తున్నారు. నల్లమల అడవుల నుంచి కూరమృగాల మధ్య నుంచి వచ్చాను. గుంటూరు విజ్ఞాన్‌లో చదువుకుని రాలేదు. సామాన్యుడిగా వచ్చాను. అయ్య పేరు చెప్పుకుని రాలేదు. ఎమ్మెల్యేలను ఒత్తిడి చేసి సియోల్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పంపించలేదు. కాళ్లల్లో కట్టె పెట్టి అడ్డంపడుతున్నారు" అంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.




## థియేటర్ వద్ద రోడ్ షో చేయలేదు

హైదరాబాద్ డిసెంబర్, 21 (సూర్యసేన ప్రతినిధి): సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై హీరో అల్లు అర్జున్ స్పందించారు. థియేటర్ వద్ద తాను రోడ్డు షో చేయలేదని.. పర్మిషన్ లేకుండా థియేటర్ కి వెళ్లలేదని తెలిపారు. నిజంగా అనుమతి లేకుంటే తనను రోడ్డుపై నిలిపివేస్తే ఇంటికి వెళ్ళిపోయేవాడిని అని వివరించారు. "దాదాపు 20 ఏళ్ల నుంచి నేను ఆ థియేటర్ లో సినిమా చూస్తున్నాను. తన కోసం వేలాదిగా వచ్చి, గంటల తరబడి ఎదురుచూస్తున్న ఫ్యాన్స్ కోసం కారు బయటకు వచ్చి చేయి మాత్రమే చూపించానన్నారు. అనంతరం సినిమా చూస్తుండగా కాసేపటికి మా మేనేజర్ వచ్చి క్రౌడ్ ఎక్కువగా ఉంది అని చెబితే అక్కడనుంచి వెళ్లిపోయాను. పోలీసులు తన వద్దకు రాలేదని, థియేటర్ నుంచి తనను వెళ్ళమని చెప్పలేదన్నారు. తొక్కిసలాట, రేవతి మరణం గురించి తనకు మరుసటి రోజు తెలిసింది. ప్రస్తుతం శ్రీ తేజ్ ఆసుపత్రిలో కోలుకుంటున్నాడు.. అది శుభవార్తే. ఇందులో ఎవరి తప్పూ లేదు. ఇది అనుకోకుండా జరిగిన ఘటన. ఆ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి. నాకూ శ్రీతేజ్ వయసు ఉన్న ఒక కొడుకు ఉన్నాడు. ఒక తండ్రిగా ఆ బాధ నాకు తెలుసు. ఘటన జరిగిన వెంటనే ఆస్పత్రికి వెళ్లాలనుకున్నా.. కాని అక్కడికి వెళ్లవద్దని పోలీసులు సూచించారు. తెలుగు వారి పరువు కోసం సినిమాలు చేస్తుంటే... నన్ను దిగజార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. నా వ్యక్తిత్వానికి జరిగిన అవమానాన్ని భరించలేకపోతున్నా. నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. నేను ఏ పార్టీని తప్పుపట్టడం లేదు. నేను ఎవ్వరినీ దూషించుకోదలచుకోలేదు. అంతా మంచి జరగాలనుకుంటున్నాను. సినిమాకు వచ్చే వారిని ఎంటర్టైన్ చేయాలనుకుంటున్నాను. సినిమా ఇంత పెద్ద హిట్టు అయినా... ఆ సక్సెస్ ను ఆస్వాదించలేకపోతున్నానన్నారు. 15 రోజులుగా ఇంట్లో నుంచి బయటకు వెళ్లలేకపోతున్నానని" అన్నారు.

## బిఆర్ఎస్ పాలనలో కూలిపోయే ప్రాజెక్టులు కట్టారు: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్ డిసెంబర్, 21 (సూర్యసేన ప్రతినిధి): ఉచిత్ విద్యుత్ అందించిందే కాంగ్రెస్ అని, దాని పేటెంట్ హక్కు మా పార్టీదేనని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ హయాంలో ఎక్కువలో ఎక్కువ 14 గంటలే కరెంట్ వచ్చేదన్నారు. ఒక సబ్‌స్టేషన్‌లో లాగ్ బుక్ పరిశీలిస్తే తెలిసిందన్నారు. శాసన సభలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఆ గంటల్లోనూ ఐదారుసార్లు కోతలుండేవని విద్యుత్ సిబ్బంది చెప్పేవారని, బిఆర్ఎస్ 24 గంటలు విద్యుత్ సరఫరా చేయలేదని, ఆధారాలు పంపిస్తామని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో కొత్తగా ఒక ఎకరా సాగులోకి వచ్చినట్లైతే తాను రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. బిఆర్ఎస్ పాలనలో నీళ్లు ఇవ్వలేదని, విద్యుత్ ఇవ్వలేదని, ఏమీ లేదని మండిపడ్డారు. బిఆర్ఎస్



పాలనలో కూలిపోయే ప్రాజెక్టులు కట్టారని విమర్శలు గుప్పించారు. మిషన్ భగీరథ ద్వారా నల్లా నీళ్ల వచ్చాయని ప్రజలు చెబితే మరోసారి ఓట్లు అడగమని, మిషన్ భగీరథ రూ.50 వేల కోట్లు తినేశారని వెంకట్ రెడ్డి ధ్వజమెత్తారు.

### అది రైతుబంధు కాదు...

## పట్టా పెట్టుబడి

హైదరాబాద్ డిసెంబర్, 21 (సూర్యసేన ప్రతినిధి): రైతులకు బేడీలు వేసిన చరిత్ర బిఆర్ఎస్‌ది అని మంత్రి సీతక్క మండిపడ్డారు. రైతులు వరి వేస్తే ఉరి అన్నారని, కౌలు రైతులపై మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదని మండిపడ్డారు. కౌలు రైతులకు రైతుబంధు ఎందుకు ఇవ్వాలని బిఆర్ఎస్ వాళ్లు అన్నారని దుయ్యబట్టారు. రైతు భరోసా విధి విధానాలపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా సీతక్క మాట్లాడారు. భూములపై సమగ్ర సర్వే జరగాలని, రూ.5 లక్షల జీతం తీసుకునే వాళ్ల కూడా రైతుబంధు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. రైతుల ముసుగులో బడాబాబులు రైతుబంధు తీసుకున్నారని, వ్యవసాయం చేసే కౌలు రైతులకు రైతుబంధు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. బిఆర్ఎస్ ఇచ్చింది రైతుబంధు కాదు అని పట్టా పెట్టుబడి అని మండిపడ్డారు. పట్టాలేని ఎంతో మంది రైతులకు రైతు బంధు రాలేదన్నారు. బిఆర్ఎస్ చేసింది రుణమాఫీ చేయలేదని వడ్డీ మాఫీ చేసిందని చురకలంటించారు. భూమి లేని పేదలకు బిఆర్ఎస్ ఏం చేసిందని సీతక్క ప్రశ్నించారు.



### ఈ ప్రిన్సిపాల్ మాకొద్దు...

## విద్యార్థుల ధర్నా

జోగిపేట డిసెంబర్, 21 (సూర్యసేన ప్రతినిధి): సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను వెంటనే మార్చాలని.. ఈ ప్రిన్సిపాల్ మాకొద్దు అంటూ గురుకుల పాఠశాల విద్యార్థులు శనివారం ఉదయం గురుకుల పాఠశాల ప్రధాన గేటు ముందు బైఠాయించి నిరసన తెలిపారు. రెండు గంటలకు పైగా అక్కడే బైఠాయించి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సద్గుణ మేరీ గ్రేస్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రిన్సిపాల్ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులకు నచ్చజెప్పినప్పటికీ ప్రిన్సిపాల్ బయటికి వెళ్ళితేనే తాము లోపటికి వస్తామంటూ అక్కడే గేటు ముందు కూర్చొని నిరసన తెలిపారు. ఈ సంఘటన తెలుసుకున్న అందోల్ ఆర్డీవో ఆర్.పాండు, తహసీల్దార్ విష్ణుసాగర్, డిప్యూటీ తహసీల్దార్ మధుకర్ రెడ్డి, సీఐ అనిల్ కుమార్




అక్కడికి చేరుకొని నిరసన తెలుపుతున్న విద్యార్థులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.

### వ్యవస్థీకృత నేరాలపైన...

## ప్రత్యేక దృష్టి

- మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ



2వ పేజీ లో...

## రేపు విడి పరికరాల బహిరంగ వేలం

**సూర్యాపేట, డిసెంబర్ 21 (సూర్యసేన):** సూర్యాపేట జిల్లా పోలీసుకు చెందిన ప్రభుత్వ వాహనాల యొక్క పాత విడి పరికరాల (బ్యాటరీలు, టైర్స్) బహిరంగ అమ్మకం వచ్చే సోమవారం రోజున ఇందిరమ్మ కాలనీ నందుగల పోలీసు కార్యాలయం నందు నిర్వహించనున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి బహిరంగ వేలం నందు ఎవరైనా పాల్గొనవచ్చుననీ ఈ బహిరంగ వేలంలో పాల్గొనేవారు సోమవారం రోజు ఉదయం 9 గంటలకు ఇందిరమ్మ కాలనీ నందుగల పోలీసు కార్యాలయానికి రావాలని సూచించారు. వివరాలకు జిల్లా పోలీసు మోటార్ ట్రాన్స్పోర్ట్ అధికారి ఆర్ఎస్ఐ సురేష్ ను 8712686019 సంప్రదించవచ్చునీ తెలిపారు.

## దరఖాస్తు కాపీలను సమర్పించాల్సిన అవసరం లేదు

**సూర్యాపేట, డిసెంబర్ 21 (సూర్యసేన) :** తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా "ఇందిరమ్మ మహిళా శక్తి పథకం" ద్వార మైనారిటీ మహిళల కు "ఉచిత కుట్టు మిషన్" యొక్క దరఖాస్తులు/ హార్డ్ కాపీలను ఈ నెల 21 నుండి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయమునకు సమర్పించాల్సిన అవసరము లేదని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కె. జగదీశ్వర్ రెడ్డి శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఇట్టి విషయాన్ని దరఖాస్తు చేసుకొన్నా అభ్యర్థులు గమనించలాని కోరారు

## ఘనంగా సెంట్రల్ బ్యాంక్ అఫ్ ఇండియా 114వ వ్యవస్థాపక దినోత్సవం



**సూర్యాపేట, డిసెంబర్ 21 (సూర్య సేన):** సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 114 వ వ్యవస్థాపక దినోత్సవం ను సూర్యాపేట బ్రాంచ్ లో ఘనంగా నిర్వహించారు. శనివారం బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస చక్రవర్తి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా దారావత్ బీముడు ఈ ఉత్సావాలు ఖాతాదారుల సమక్షంలో కేక్ కట్ చేసి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మేనేజర్ శ్రీనివాస చక్రవర్తి మాట్లాడుతూ సెంట్రల్ బ్యాంక్ అఫ్ ఇండియా భారతీయుల చే స్థాపించంపబడిన మొదటి బ్యాంక్ గా చరిత్ర లో నిలిచిందన్నారు. గత 114 సంవత్సరాలనుండి ఖాతాదారులకు విశిష్టమైన సేవలు అందిస్తూ నూతన పథకాలను తీసుకు రావడం జరిగిందని అన్నారు. సూర్యాపేట పట్టణంలో ఈ బ్యాక్ ను స్థాపించి 11 సంవత్సరాలను పూర్తి చేసుకుందన్నారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ మేనేజర్ కృష్ణ తేజ క్యాషియర్ సురేఖ మరియు బి సురేష్ తో పాటు పలువురు ఖాతాదారులు బి గోపయ్య, సుజాత, తదితరులు పాలుగోన్నారు.

## జయ పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



**సూర్యాపేట సిటీ డిసెంబర్ 21 (సూర్య సేన):** ప్రముఖ శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్గారి జన్మదినం పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవంను జయ పాఠశాలలో విద్యార్థులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణిత నమూనాలు, పజిల్స్, వివిధ రకాల గణిత సమస్యలకు సులభరీతిలో సమాధానాలు చెప్పడం, రంగు రంగుల ఆకర్షణీయమైన గణిత ప్రదర్శనలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఎంతో చక్కగా వారి ప్రదర్శనలను వివరించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని గణిత ప్రదర్శనలను వీక్షించి, తయారు చేసిన విద్యార్థులను అభినందించారు. గణితంలో మంచి మెలకువలు సాధించడానికి ఇలాంటి ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్పస్వామి మహా మండల పూజ మహోత్సవ ఆహ్వానము

## - అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ, కోదాడ





**కోదాడ, డిసెంబర్ 21 సూర్య సేన:** మొదట భారత దేశం మొత్తం ఎన్నో అయ్యప్పస్వామి దేవాలయంములు నిర్మించాలని తపించి పలు దేవాలయముల నిర్మాణానికి ప్రముఖపాత్ర వహించిన మహానుభావుడు స్వామి విమోచనానంద స్వామీజీ అలాగే మన కొదాడ లో కూడా కొంత మంది పెద్దల సహకారంతో అయ్యప్ప ఆలయం కట్టించాలని నిర్ణయించి దాతల సహకారంతో శంకుస్థాపన అతి తక్కువ మందితో మొదలైందని అన్నారు. కొన్ని సంవత్సరాల కాలానికి 66 రోజుల అన్నదానంలో స్వాములు అయ్యప్ప భక్తులు కొన్ని వందల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుంది అని అన్నారు. మన కోదాడ అయ్యప్పస్వామి కోరిన కోర్కెలు తీర్చే స్వామి అని అన్నారు. అయ్యప్పస్వామి మహా మండలపూజ మహోత్సవ హావ్వానం పలికింది కోదాడ అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ.

**మహా మండల పూజా కార్యక్రమాలు**

దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మహా మండల పూజా కార్యక్రమాన్ని డిసెంబర్ 26 గురువారం ఉదయం 5:00 గంటలకు మహాగణపతి హెూమం మొదలుకొని 6 :00 గంటలకు ద్వాదశ జ్యోతిర్లింగ సహిత పార్వతి అమరలింగేశ్వరస్వామి దేవాలయంలో మహా వ్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం. 7:00 గంటలకు స్వామి వారికి సువర్ణ పుష్పములతో అర్చన (బేతవోలు గురుస్వామి)ఓరుగంటి వెంకటేశ్వర్లు – రమాదేవి దంపతులచే ఉదయం 8:00 గంటలకు నవకళాశపూజ,18 రాజములతో అయ్యప్పస్వామి వారికి అభిషేకములు జరుగును. ఆవుపాలు, ఆవుపెరుగు, ఆవునెయ్యి, తేనె, పంచదార, చేరకురసం, కొబ్బరిబొండాలనీళ్ల, నిమ్మరసం, పన్నీరు, పస్పు, కుంకుమ, గంధం, పుస్కరజలం,తులసిదళాలు,గరిక, మారేడు దళాలు, వివిధ రకముల పల్లరసాలు, విభూది, ఉదయం 9:00 గంటలకు స్వామి వారి అలంకరణ దర్శనం. ఉదయం 10:00 గంటలకు అయ్యప్ప స్వాములచే స్వామివారికి సహస్రనామ పుష్పార్చనతో పాటు ఉదయం సాయంత్రం 5:00 గంటలకు కోట తిరుపతయ్య గురుస్వామి ఆధ్వర్యంలో వివిధ రకాల దేవతల వేషధారణ ప్రదర్శనలు జరుగుతాయని తెలిపారు.

మధ్యాహ్నం 12: 15 నిమిషాలకు పడిపూజ,నిరాజనమంత్ర పుష్పములు,మహానివేద్యం,తీర్థప్రసాదముల వినియోగం ఉంటుంది అని అన్నారు. మధ్యాహ్నం 12:30 నిమిషములకు అన్నదాన కార్యక్రమం జరుగును.

సాయంత్రం 4:00 గంటలకు అయ్యప్పస్వామి వారి అలంకార దర్శనం తోపాటు 5:30 నిమిషాలకు అయ్యప్పస్వాముల అగ్నిగుండప్రవేశం తదనాంతరం 108 మంది బాలబాలికలచే జ్యోతులతో అయ్యప్పస్వామి వారి రథోత్సవం లో భాగంగా అమ్మాభవాని కోలాట బృందం శీతలతండ వారిచే కోలాటం కె.సిపాయి మాస్తారుచె నిర్వహించబడును అని అన్నారు. రాత్రి 10:30 నిమిషాలకు నీరాజన మంత్ర పుష్పములు,హరిహరసనము,తీర్థ ప్రసాద వియోగము,బిక్షా కార్యక్రమాలు కలవు ఇట్టి కార్యక్రమములు అయ్యప్పస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు కొట్రా వివేక్ శర్మ,శివాలయం అర్చకులు రావూరి దివాకర్ శర్మ,గురుస్వాముల ఆధ్యర్యంలో జరుగు ఇట్టి కార్యక్రమాలకు అయ్యప్పలు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అయ్యప్పస్వామి వారి కృపకు పాత్రులు కాగలరని అన్నారు.

**ఆలయం లో జరుగు కార్యక్రమానికి దాతలు**

**1) ఆలయంలో డెకరేషన్ పూలు సమర్పించేవారులి :** చిరుమామిళ్ళ చంద్రశేఖర్ స్వామి – రాణి (బీఎస్ఎన్ఎల్)

**2) నవకళశ పూజ,అభిషేకముల సామగ్రి సమర్పించినవారు :** నీలా సత్యనారాయణ – అనసుర్యమమ్మ (కోదాడ)

**3) శివాలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం పూజాసామగ్రి దాత:** తేల్లూరి నర్సమ్మ, కుమారుడు – కోడలు తిరుపటిరెడ్డి – ఈశ్వరమమ్మ

**4) శ్రీ లక్ష్మీ అమ్మవారికి పూజా సామాగ్రి సమర్పించినవారు:** మడగల నాగేందర్ – మునెమ్మ

**5) అయ్యప్పస్వామి దేవాలయంలో స్వామివార్లకు ఉదయం వస్త్రాలు సమర్పించు వారు:** ఊటుకూరి నరహరి – శేషమ్మ (కోదాడ)

**6) శివాలయంలో స్వామివార్లకు వస్త్రముల దాత:** సురభి రామారావు – సంధ్యారాణి (సురభి టెంట్ హౌస్ కోదాడ)

**7) అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వామివార్లకు సాయంత్రం వస్త్రాలు సమర్పించు వారు:** కీర్తిశేషులు తూముల గోపయ్య – శ్రీమతి లక్మమ్మ (కోదాడ).

**8) అన్నదానం ఏర్పాటు చేసిన మహా దాత:** దంతాల దమయంతి – నాగయ్య (కోదాడ)

**9) పెర్గుదాత:** మారెళ్ల పుల్లారెడ్డి – నాగమణి(చిట్యాల,వత్సవాయి మండలం వి.యన్.ఆర్ డైరీ నకిరేకల్)

**10) సాయంత్రం పడిపూజకు ఆర్కెస్ట్రా దాత:** మడత రవి గురుస్వామి – పద్మ. (కందిబండ)

శ్రీ వల్లూరమ్మ తల్లి భజనా బృందంచే స్వామివారి పూజా కార్యక్రమాలు( కోదాడ, సెల్ నంబర్ 9704716099,9603838723).

**11) కూరగాయల దాత:** భారాటి రాము – సునీత (కార్తికేయ పూజా స్టోర్స్, కోదాడ, సెల్ నంబర్ 9912514088).

**12) ఊరేగింపుకు కోలాటం దాత:** కొల్లూరి మహాలక్ష్మయ్య గురుస్వామి, భారతీయ అయ్యప్పన్ సేవా సంఘ్ వ్యవస్థాపకులు అధ్యక్షులు(ఏంఏ, బీఎడ్)

**13) అగ్ని గుండం దాత:** మాదాను వీరాస్వామి – నాంచారమ్మ(అనంతగిరి)


**14) ప్రచురణ కర్త:** శ్రీ రాఘవేంద్ర స్వామి జ్యూలరీస్ హెూల్ మార్క్ షోరూం (ఏసి) బుడిగం నరేష్ కుమార్ (నాని) పెరిక భవన్ ఫ్యాంక్షన్ హాల్, కట్టకొమ్ము గూడెం రోడ్:– (9848747481).

ఇంకను ఎవరైనా దాతలు వుంటే చందాల రూపంగా చెల్లించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నారు.

అయ్యప్ప ఆలయంలో గోవులకు వరిగడ్డి దాతలు వున్నా వెంటనే సమర్పించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు,కమిటీ సభ్యులు,డైరెక్టర్స్ గురు స్వాములు మాల ధరించిన అయ్యప్పలు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## దేవాలయంలో అన్నప్రసాద వితరణ





**కోదాడ రూరల్, డిసెంబర్ 21 (సూర్యసేన) :** కోదాడ అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప మాలధారులకు, భక్తులకు అన్నదానం నిర్వహించినట్లు ఆలయ అధ్యక్షులు రేపాల ప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి చల్లా రామ్మూర్తి తెలిపారు. శనివారం అన్నదాతగా ఖమ్మం పట్టణానికి చెందిన తాళ్లూరి తాతారావు – మహిత దంపతులు 18116/ –రూపాయల ఇచ్చి అయ్యప్పల అన్నదానికి సహకరించారని తెలిపారు. ప్రతిరోజు పెరుగు ధాత గా నకిరేకల్ కు చెందిన వి యన్ ఆర్ డైరీ మారేళ్ళ పుల్లారెడ్డి – నాగమణి దంపతులు పెరుగు అందజేశారు అని తెలిపారు. ఈ సందర్భంగా దాతలను కమిటీ వారు సన్మానించారు. ఇట్టి అన్నదానికి స్వాములు 250 మంది,సివిల్ 100 మంది పాల్గొన్నారు. అలాగే డిసెంబర్ 26 జరిగే మండల పూజా కార్యక్రమాన్ని అయ్యప్పలు భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని విజయవంతం చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దంతాల నాగయ్య, కొక్కు లక్ష్మి నారాయణ, కోశాధికారి కోట రామ నరసింహారావు, సహాయ కార్యదర్శి సురభి నరసయ్య, సలహాదారులు వెంకటనారాయణ,సుంకరి పుల్లయ్య, డైరెక్టర్స్ – సట్టు నాగేశ్వరరావు, వంకాయలపాటి నాగేశ్వర రావు, శ్రీను,కంచుకొమ్ముల సైదులు, బాడిష సత్యం, చల్లా విజయ్ శేఖర్,ఓరుగంటి శ్రీను, ఆరె రామనాధం గురు స్వామి, దాతలు, మాలధారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల సాకుతో హామీల ఎగవేత

**హైదరాబాద్ డిసెంబర్, 21 (సూర్యసేన ప్రతినిధి):** అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి ఒక్క నిజం కూడా చెప్పలేదని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఏ టి.హరీష్ రావు పేర్కొన్నారు. అబద్ధాలు చెప్పడంలో సి ఎం.. గిన్నిస్ బుక్ రికార్డుల్లోకి ఎక్కారని ఎద్దేవా చేశారు. మూసీ కాలుష్యం కంటే ముఖ్యమంత్రి నోటి కాలుష్యం ఎక్కువైపోయిందని విమర్శించారు. రెండు గంటల సిఎం ప్రసంగంలో రైతుభరోసా ఎప్పుడిస్తారో చెప్పలేదని అన్నారు. బిఆర్ఎస్ఎల్పి కార్యాలయంలో శనివారం మాజీ మంత్రి గంగుల కమలాకర్, ఎంఎల్ఎలు కాలే రు వెంకటేష్, కె.పి.వివేకానంద, చింత ప్రభాకర్లతో పార్టీ నేతలతో కలిసి ఆయన మీడియా స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్రావు మాట్లాడుతూ, అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ప్రసంగం తీరు.. మైకులో రంకెలు వేసి, గజ్జెల లాగేసుకుని.. పోతురాజు తీరుగా పడేల్ పడేల్మని ఆయనది ఆయనే కొట్టుకుని పారిపోయినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. సిఎం పదేండ్ల పాట తప్ప కొత్తగా చెప్పింది లేదని, చేసింది అంతకన్నా లేదని అన్నారు. సబ్జెక్ట్ లేనోడికి వదురుడు ఎక్కువ.. చేతగానోడికి ఏతులెక్కువ అని సెటైర్ వేశారు. ముఖ్యమంత్రిగా మైక్ దొరకడమే రేవంత్ రెడ్డికి ఉన్న అనుకూలత అని పేర్కొన్నారు. అదే మైక్ తమకు ఇవ్వ వద్దని ముఖ్యమంత్రే స్పీకర్కు చెప్పారని ఆరోపించారు. ఇప్పటికే చాలా అబద్ధాలు చెప్పా, బిఆర్ఎస్కు మైక్ ఇస్తే.. తన అబద్ధాలను బయటపెడతారంటూ.. మైక్ ఇవ్వద్దని పరోక్షంగా స్పీకర్కు చెప్పి బయటకు పారిపోయాడని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డికి తెలిసింది గోరంత అని... ఆయన చెప్పేదంతా అబద్ధాలే అని పేర్కొన్నారు. అబద్ధాల పునాదుల మీద అధికారంలోకి వచ్చి.. అసెంబ్లీలో కూడా అబద్ధాలతోనే పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు.

# వ్యవస్థీకృత నేరాలపైన ప్రత్యేక దృష్టి

### - మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ

### - అసాంఘిక కార్యకలాపాలు పిడియస్ బియ్యం, ఇసుక రవాణా, గంజాయి, జూదం లాంటి అక్రమ రవాణాపై పటిష్ఠ నిఘా కఠిన చర్యలు



**నల్గొండ, డిసెంబర్ 21 (సూర్యసేన):** వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వాటిని అదుపు చేయడానికి మరింత సమర్ధవంతమైన చర్యలు తీసుకుంటున్నామని మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ అన్నారు. జిల్లాలో పోలీస్ స్టేషన్లో తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తో కలిసి మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి పలు రికార్డులను తనిఖి చేసి సిబ్బంది వివరాలు , పని తీరు,పోలీస్ స్టేషన్ స్థితిగతులు తెలుసుకొని, సిబ్బంది కిట్లను పరిశీలించి మట్లాడారు. పోలీస్ స్టేషన్లో ప్రజలు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమర్ధవంతమైన సేవలు అందించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా మాట్లాడుతూ వారి పిర్యాదులు క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు సత్వర నాయం జరిగే విధంగా పనిచేయాలని తెలియజేశారు. సామాన్యుడు పోలీస్ స్టేషన్ కి వస్తే తగిన న్యాయం జరుగుతుందనే భరోసా కల్పించే విధంగా పనిచేయాలని అన్నారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ వ్యవస్థీకృత నేరాలకు అడ్డుకట్ట వేయుటకు పోలీస్ శాఖ పటిష్టంగా పనిచేస్తుందని ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే ఎంతటి వారినైన ఉపేక్షించేది లేదని అన్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతంలో అక్రమ గాంజా, పీడియస్ బియ్యం,అక్రమ ఇసుక రవాణా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాల పైన పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం పేదలకు అందకుండా కొంతమంది అక్రమార్కులు ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తూ పక్కదారి పట్టిస్తూ పట్టుబడగా కేసులు నమోదు చేయబడ్డాయి తెలిపారు. జిల్లాలో అక్రమ గంజాయి రవాణా, వినియోగం, అమ్మకం చేసే వారిని గుర్తించి వారి పైన కేసులు నమోదు చేసి కౌన్సెలింగ్ కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా అలవాటుగా నేరాలకు పాల్పడితే పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లబ్ధి చేకూర్చాలని ఉద్దేశంతో సన్న వడ్ల పైన ఇస్తున్న బోనస్ ఆసరాగా తీసుకుని కొంతమంది దళారుల,మిల్లర్లు రైతుల పేరిట ఇతర రాష్ట్రాలనుండి దిగుమతి చేసుకుంటున్నారు వారిని ఇప్పటికే గుర్తించి చెక్ పోస్ట్ లో వద్ద పకడ్బందీ తనిఖీలు నిర్వహిస్తూ కట్టడి చేయడం జరుగుతుందని అన్నారు.

అనంతరం వాడపల్లి అంతర్రాష్ట్ర సరిహద్దు జిల్లాల చెక్ పోస్ట్ తనిఖి చేసి ఇతర రాష్ట్రాలనుండి అక్రమ పిడియస్,గంజాయి లాంటి రవాణా జరగకుండా 24/7 తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు, మిర్యాలగూడ రూరల్ సీఐలు వీరబాబు,కరుణాకర్,ఎస్సై లు లోకేష్,హరికృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్గిల్ యుద్ధం... పాక్ చొరబాటుపై సమాచారం ఇచ్చిన గొర్రెల కాపరి మృతి





**శ్రీనగర్ డిసెంబర్, 21 :** జమ్ము కశ్మీర్లోని కార్గిల్ ప్రాంతంలో పాకిస్థాన్ సైనికుల చొరబడ్డారని భారత జవాన్లకు సమాచారం ఇచ్చిన గొర్రెల కాపరి తాషి నామ్గ్యాల్(58) కన్నుమూశారు. లద్దాక్లోని ఆర్యన్ వ్యాలీలో తాషి తుది శాస విడిచారని లేహ్లోని ఫైర్ అండ్ ఫ్యూరీ కార్ప్ తెలిపింది. తాసి మృతి పట్ల భారత సైన్యం సంతాపం తెలిపింది. ఓ దేశ భక్తుడిని కోల్పోయామని, లద్దాఖ్ ధైర్యానికి ఆత్మ శాంతి చేకూరలన్నారు. 1999 మే 3న తాషి గొర్రెలు కాస్తుండగా గొర్రె తప్పిపోవడంతో వెతుక్కుంటూ బటాలిక్ పర్వత ప్రాంతాల్లోకి వెళ్లాడు. అక్కడ పాక్ సైనికులు కనిపించడంతో వెంటనే భారత జవాన్లకు సమాచారం ఇచ్చాడు. భారత్ సైన్యం కెప్టెన్ సౌరభ్ కాలియా నేతృత్వంలో ఓ పెట్రోలింగ్ పార్టీని మే5న అక్కడికి పంపాడు. తొలు ఉగ్రవాదులు వేర్వేరు మార్గాల ద్వారా వచ్చారని సైన్యం భావించింది. భారత సైన్యం భారీగా మోహరించి యుద్ధం చేస్తుండగా ప్రతిఘటన మొదలుకావడంతో వాళ్లు వాడుతున్న ఆయుధాలను తీరు చూసి పాక్ సైనికులు అని ధృవీకరించుకున్నారు.

# యాసంగిలో వరిని నేరుగా విత్తడం అవలంబిద్దాం

## - సాగు ఖర్చును తగ్గించుకుందాం

కోదాడ రూరల్, డిసెంబర్ 21 (సూర్యసేన): కోదాడ మండల పరిధిలోని వరి అనేది ముఖ్యమైన ఆహారపంట. ప్రస్తుత పరిస్థితులలో వరి విస్తీర్ణం పెరుగుతున్న నేపథ్యంలో, నార్లు పోసి, నాట్లు వేయడం అనేది రోజురోజుకి కూలీల కొరతతో, పెరిగిన కూలీల ఖర్చు వలన రైతుకు సాగు ఖర్చులు పెరుగుతుండటం అనేది జరుగుతుంది.కాబట్టి ఆధునీకరణ పద్ధతుల్లో సాగు చేసే విధానాన్ని రైతులకు చిలుకూరు మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ సూచనలు అందించారు. మండల పరిధిలోని గుడిబండ, తొగర్రాయి, ఎర్రవరం, రామలక్ష్మీపురం, రామాపురం చిలుకూరు నారాయణ పురం, వివిధ మండలాల్లో నాట్లు ఆలస్యమయ్యి కొన్ని సందర్భాలలో చీడపీడలు లేదా వాతావరణంలో వస్తున్న మార్పుల దృష్ట్యా సరైన దిగుబడులు రాక, సాగు ఖర్చు పెరిగి నికర ఆదాయం తగ్గడం జరుగుతుంది. ఈ పరిస్థితులలో వరిని సాంప్రదాయ నాటు పద్దతిలో కాకుండా ప్రత్యమ్నాయ పద్ధతులైన "నేరుగా వరి విత్తే"పద్దతి వైపు ఎక్కువ మంది రైతులు మొగ్గు చూపిస్తున్నట్లు గమనించడం జరుగుతుంది. ఈ సంధర్భంలో, ప్రస్తుత యాసంగిలో దమ్ములో నేరుగా వరి విత్తే పద్దతుల ద్వారా వరిని విత్తుకున్నట్లయితే కూలీల కొరతను అధికమించడంతో పాటు పంటకాలాన్ని 7-10 రోజులు తగ్గి, సాగు ఖర్చును తగ్గించుకొని నికర ఆదాయాన్ని పెంచుకునే వీలుంటుంది. నేరుగా వరి విత్తే పద్ధతులు : దమ్ము చేసిన పొలంలో నేరుగా వరి విత్తే పద్ధతుల్లో వరిసాగు విధానం 1) వెదజల్లే పద్ధతిలో వరి సాగు. 2) డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి సాగు. నేలలు :సమస్యాత్మక నేలలు (చౌడు / క్షారము / ఆమ్లము) తప్ప సాధారణంగా వరిని సాగు చేసే అన్ని నేలలు అనుకూలం. ముంపుకు గురయ్యే భూములు సాగుకు అనుకూలం కాదు. రకాలు : ఆయా ప్రాంతానికి అనువైన రైతుకు ఇష్టమైన ఏరకమైన ఈ పద్ధతిలో సాగు చేసుకోవచ్చు. విత్తన మోతాదు : రకాన్ని బట్టి ఎకరాకు 8-12 కిలోలు అవసరమవుతాయి. విత్తనశుద్ధి,విత్తనాన్ని మండె కట్టడం : విత్తనాలను లీటర్ నీటికి 1 గ్రాము కార్బెన్డజిమ్ కలిపిన ద్రావణంలో 24 గంటలు నానబెట్టాలి. కిలో విత్తనాలకు లీటర్ ద్రావణము సరిపోతుంది. విత్తనాలను 24 గంటలు నానబెట్టి నానిన విత్తనాలను గోనె సంచిలో వేసి కాని లేదా గోనెసంచి కప్పిగాని 24 గంటలపాటు వుంచాలి. 24 గంటల తర్వాత విత్తనాలు ముక్కు పగిలి తెల్లగా మోను వస్తుంది. రబీ పంట కాలంలో ఉష్ణోగ్రత తక్కువగా ఉంటే విత్తనాలను నానబెట్టిన తర్వాత చలిని బట్టి 24-36 గంటలు మండె కట్టాలి. డ్రమ్ సీడర్ పద్ధతిలో గింజలను ముక్కు పగిలి తెల్లపూస వస్తే సరిపోతుంది. మొలక పొడుగ్గా వస్తే డ్రమ్ సీడర్ నుంచి విత్తనాలు రాలవు కావున రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. విత్తే పద్ధతి : వెదజల్లే పద్ధతిలో దమ్ముచేసి చదును చేసిన పొలంలో మండె కట్టిన విత్తనాన్ని పొలమంతా సమంగా



పలుచటి నీటి పొర ఉంచి వెద జల్లాలి. పొలంలో ప్రతి 2 మీటర్లకు 20 సెం.మీ. కాలిబాటలు తీసిన తర్వాత విత్తనాలను చల్లుకున్నట్లయితే మొక్కల సాంద్రత సమంగా ఉండేందుకు వీలుంటుంది. డ్రమ్ సీడర్ పరికరానికి 4 ప్లాస్టిక్ డ్రమ్ములుంటాయి. ప్రతి డ్రమ్ము 20 సెం.మీ. దూరంలో రెండు చివర్ల వరుసకు 18 రంధ్రాలు ఉంటాయి. ఈ డ్రమ్ములో మొలకెత్తిన విత్తనాలను నింపి మూత బిగించాలి. గింజలు రాలడానికి వీలుగా ప్రతి డ్రమ్ములో కేవలం 3/ 4 వంతు మాత్రమే గింజలను నింపాలి. గింజలు నింపిన డ్రమ్ సీడర్ లాగితే 8 వరుసల్లో వరుసకు, వరసకు మధ్య 20 సెం. మీ. దూరంలో గింజలు రాలతాయి. వరుసల్లో కుదురుకు, కుదురుకు మధ్య దూరం 5-8 సెం.మీ. వుంటుంది. ఒక్కో కుదురులో 5-8 గింజలు రాలడం జరుగుతుంది. కొన్ని అనివార్య కారణాల వల్ల (మొలక సరిగ్గా లేకనో లేక పక్షులు తినివేయడం వల్లో) కుదురులోని గింజలు 50 శాతం దెబ్బతిన్నా మిగిలిన 50 శాతం గింజల నుండి వచ్చిన మొక్కల సాంద్రత సరిపోతుంది. రకాన్ని బట్టి గింజలు రాలడాన్ని బట్టి రంధ్రాలను స్టాపర్తో మూసుకోవాలి. సన్న గింజ రకాలకు రంధ్రం వదిలి రంధ్రం మూసేయాలి. ప్రతి 16 వరుసులకు అడుగు వెడల్పు కాలిబాటలు ఉంచుకోవాలి విత్తడానికి అవసరమయ్యే కూలీలు : ఈ పద్ధతిలో ఒక ఎకరా విత్తడానికి కేవలం ఇద్దరు కూలీలు సరిపోతారు. విత్తడానికి పట్టే సమయం : ఒక ఎకరా విత్తడానికి సాధారణంగా 2 గంటలు సరిపోతుంది. ఒక రోజులో ఒక డ్రమ్ సీడర్ తో 3 ఎకరాల వరకు విత్తుకోవచ్చు. ఎరువుల యాజమాన్యం : ఈ పద్ధతికి కూడా సాధారణ పద్ధతిలో సిఫారసు చేసిన ఎరువుల మోతాదు సరిపోతుంది. కాకపోతే దమ్ములో నత్రజని ఎరువులు వేయకుండా కేవలం భాస్వరం ఎరువు (పూర్తి మోతాదు) మరియు పొటాష్ ఎరువు (సిఫారసు చేసిన మోతాదులో సగం) మాత్రమే వేయాలి. దమ్ములో కాని, విత్తేటప్పుడు కాని నత్రజనిని వేస్తే కలుపు ఎక్కువగా వస్తుంది. కాబట్టి ఆ సమయంలో నత్రజని ఇచ్చే ఎరువులను వేయకూడదు. నత్రజని ఎరువులను 3 భాగాలుగా



చేసి 1/3 భాగం విత్తిన 15-20 రోజులకు, 1/3 భాగం విత్తిన 40-45 రోజులకు మరియు మిగిలిన 1/3 భాగం నత్రజనిని సగం పొటాష్ను విత్తిన 60-65 రోజులకు వేయాలి. కలుపు యాజమాన్యం : నేరుగా గింజలను విత్తడం వలన కలుపు మొక్కలు కూడ వరి గింజలతో పాటే మొలకెత్తుతాయి. అందువల్ల ఈ పద్ధతిలో కలుపు మందును ఖచ్చితంగా వాడాలి. డ్రమ్ సీడర్ లాగిన లేదా వరి వెదజల్లిన 3 లేదా 4 రోజులలోపు 80 గ్రాముల పైరజోసల్ఫ్యూరాన్ ఇథైల్ కలుపు మందును ఒక ఎకరం పొలంలో పిచికారీ చేయాలి. విత్తనాలు వేసిన 20-25 రోజులకు ఏ కారణం చేతనైన వెడల్పాటి ఆకులు మరియు సన్న ఆకు కలుపు ఉంటే ఎకరాకు 100-120 మి.లీ. బిస్ పైరిబాకు సోడియం కలుపు మందును పిచికారీ చేయాలి. డ్రమ్ సీడర్తో విత్తినప్పుడు, విత్తిన 20-25 రోజులకు కోనో వీడర్ ను నడపాలి. కోనో వీడర్ నడపడం వలన వరుసల్లో మొలచిన కలుపు భూమిలోకి కలియబ డుతుంది.తర్వాత 10 రోజులకొకసారి 2 సార్లు కలుపు ఉన్నా లేకపోయినా కోనోవీడర్ను వరుసల్లో నడపడం వలన భూమి బాగా కదిలి, వేరు వ్యవస్థకు గాలి, పోషకాలు బాగా అందుతాయి. ఎక్కువ పీచు వేర్లు వృద్ధి చెంది వేరు వ్యవస్థ బలంగా తయారవుతుంది. దీని వలన అధిక సంఖ్యలో పిలకలు పెట్టడం వలన, కంకులు అధికంగా వచ్చి దిగుబడి పెరుగుతుంది. కోనోవీడర్ను నడపాలనుకున్న ముందురోజు సాయంత్రం పొలంలో పలుచగా నీరుపెట్టి కోనోవీడర్ను నడపాలి, ఇలా నడపడం వలన పలుచటి నీటి పొర మీద పళ్ళ చక్రాలకు మట్టి అంటుకోకుండా బాగా దొర్లుతాయి. పైరు పైరిగే దశలో అక్కడక్కడ ముఖ్యంగా సాళ్ళ మధ్యలో వుండే కలుపు మొక్కలను కూలీల చేత తీయించాలి నీటి యాజమాన్యం : విత్తనం వేసినప్పటి నుంచి పొట్ట దశ వరకు పొలంలో నీరు నిల్వ వుండకుండా కేవలం బురదగా వుంటే సరిపోతుంది. ఎక్కువైన నీరు బయటకు పోవడానికి కాలువలు ఏర్పాటు చేయాలి. పంటకోత :సాంప్రదాయంగా కూలీలతో నాటు వేసే పద్ధతిలో పోలిస్తే దమ్ములో నేరుగా విత్తే పద్ధతిలో సాగుచేస్తే పంట వారం నుండి పదిరోజుల ముందే కోతకు వస్తుంది. దమ్ములో నేరుగా విత్తే పద్ధతిలో నారుమడి పెంపకం, నారుపీకడం, నాట్లు వేసే పనులపై ఖర్చు ఉండదు. కాబట్టి అధిక నికర ఆదాయం వస్తుంది అని అన్నారు.

# డా. నేలపూడి రామకృష్ణకు తెలుగు కళారత్నాలు అవార్డు






గన్నవరం, డిసెంబర్ 21 (సూర్యసేన): అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం మండలమునకు చెందిన దళిత సాహితి వేత్త అంబేద్కర్ సాహితి సమితి చైర్మన్ డా నేలపూడి రామకృష్ణ కవికి విజయవాడ కు చెందిన తెలుగు కళా రత్నాలు సాహిత్యవేదిక చైర్మన్ డా యు వి రత్నం ఆధ్వర్యంలో ప్రపంచం బుక్ అఫ్ రికార్డు లో పేరు నమోదు అయి డిసెంబర్ 22న తాగూర్ గ్రంధాలయము తెలుగు కళా రత్నాలు సాహిత్య వేదిక జాతీయ అవార్డు సంస్థ జాతీయ చైర్మన్ డా యువి రత్నం మహిళా కార్యదర్శి డా దనాసి ఉషారాణి సంస్థ ప్రతి నిధులు రణణి విస్వామిత్ర ప్రసాద్ దసిక రమేష్ చేతులు మీదగా అందుకుంటారు. తెలుగు భాషగొప్ప దనం అనే అంశం పైన జరిగే జాతీయ కవి లో డా. నేలపూడి రామకృష్ణ పాల్గొంటారు.

## బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు చైర్మన్ నియమిస్తూ బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### - తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు




రంగారెడ్డి, డిసెంబర్ 21 (సూర్యసేన) : గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో కొనసాగిన తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ను తిరిగి కొనసాగిస్తూ దాని చైర్మన్ బ్రాహ్మణ సంఘం నాయకులను నియమించాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం నాడు ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ పాలకవర్గం లేక సంవత్సర కాలంగా రాజులేని రాజ్యం గా తయారైందని దీనితో విదేశాలలో చదువుకుంటున్న విద్యార్థులు సంవత్సర కాలంగా ఉపకార వేతనాలు విడుదల కాకపోవడంతో పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని అన్నారు. బ్రాహ్మణ పరిషత్ ను సక్రమంగా నడిపించేందుకు అందరినీ కలుపుకొని పోయే బ్రాహ్మణ సంఘం నాయకులను నియమించాలని కోరారు. అదేవిధంగా బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆ కార్పొరేషన్ చైర్మన్ గా రాజకీయ నాయకులను కాకుండా క్షేత్రస్థాయిలో పని చేస్తున్న బ్రాహ్మణ సంఘం నాయకులను చైర్మన్ గా నియమిస్తే బ్రాహ్మణులకు న్యాయం జరుగుతుందని ఆకాంక్షించారు. ఈ వినతి పత్రంపై సంతకం చేసిన వారిలో తెలంగాణ బ్రాహ్మణ సేవాసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు రాష్ట్ర కోశాధికారి మంత్రి సునీల్ ఇతర సభ్యులు గంప రామ శర్మ దేవులపల్లి బాలచందర్ శర్మ తదితరులు ఉన్నారు.

# వనపర్తి నేడు విద్యా పర్తి

## - స్వర్ణోత్సవాలకు ముస్తాబు అయిన వనపర్తి రాణీ లక్ష్మీ దేవమ్మ డిగ్రీ కళాశాల

జడ్చర్ల, డిసెంబర్ 21 (సూర్యసేన) : వనపర్తి ఒకనాడు వనాలపర్తిగా నేడు విద్యా ప్రర్తిగా విరాజిల్లుతోంది ఆగ్నేయ దిశగా కొల్లాపూర్ సంస్థానం నైరుతి దిశగా గద్వాల సంస్థానం మధ్య వనపర్తి సంస్థానం. ఈ సంస్థానం విద్యా వ్యవసాయ సాహిత్య సంస్కృతిక నిర్మాణ రంగాలలో చేసిన కృషి ఎంతో గొప్పది. ముఖ్యంగా విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇందులో భాగంగా ద్వితీయ రాజు రామేశ్వరరావు భార్య లక్ష్మీ దేవమ్మ పేరిట వనపర్తిలో 1974లో ఆర్ట్స్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశారు. ఆ కళాశాల ఈ ఏడాది 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కళాశాలలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు అలుమిని కమిటీతో పాటు కళాశాల అధ్యాపక బృందం 2024 డిసెంబర్ 22 స్వర్ణోత్సవాలు జరుపుతున్నారు. అందులో భాగంగా వనపర్తి రాజులు చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేసుకోవాల్సిందే మూడవ రాజు రాజా రామేశ్వరరావు కొత్తకోట సమీపంలోని తల్లి పేరిట విశాలమైన జలాశయాన్ని నిర్మించి దానికి సరళ సాగర్ గా నామకరణం చేశారు. ఆధునిక పరిజ్ఞానమైన సైఫాన్ సిస్టంలో నిర్మింపబడిన జలాశయం అలాగే సప్త సముద్రాల గొలుసు కట్టు చెరువుల నిర్మాణం వాటిని కాపాడే విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఇది ఒక వైపు అయితే మరోవైపు వనపర్తిలో పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయడంలో మూడో రాజా రామేశ్వరరావు ది కీలక పాత్ర. తన రాజభవనాన్ని కళాశాలకు ఇచ్చి 1959 అక్టోబర్ 11వ తేదీన భారత ప్రధాని 12 జవహార్ లాల్ నెహ్రూ ప్రారంభించారు ఈ కళాశాలలో చదువుకున్న వారు ప్రపంచవ్యాప్తంగా వివిధ ఉన్నత స్థానాల్లో ఉన్నారు. సాహిత్య సాంస్కృతిక పోషణ కూడా గొప్పది. 100 సంవత్సరాల క్రితమే ఇక్కడ ముద్రణా యంత్రాంగం ఉంది. అనేక పుస్తకాలు కథ గేయాలను ప్రచురించారు. కవుల ను పెద్ద ఎత్తున ప్రోత్సహించారు ఈ నేపథ్యంలో వనపర్తి పట్టణంలోని రాణి లక్ష్మీ దేవమ్మ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవాలు జరుపుకుంటుంది . ఈ కళాశాల మొదట గుర్రపు శాలలో ప్రారంభమైంది. 1974లో లక్ష్మీదేవి ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల గా ప్రారంభించి 13 మంది అధ్యాపకులు 100కు పైగా విద్యార్థులు మొదటి బ్యాచ్ ప్రారంభమైంది .ఒకవైపు కళాశాలలో తెలుగు బోధన చేస్తూ మరోవైపు కళాశాల ప్రధాన ఆచార్యులుగా బాధ్యతలు చేపట్టిన వారు వల్లపురెడ్డి బుచ్చారెడ్డి, 1983 వ సంవత్సరంలో ఈ కళాశాల పేరును రాణి లక్ష్మీ దేవమ్మ, ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల గా కొనసాగింది కొన్ని సంవత్సరాల పాటు ప్రైవేటు యజమాన్యంలో నడిచింది .ఆ తరువాత కళాశాలలో ప్రభుత్వంలో విలీనం చేయాలని విద్యార్థిని విద్యార్థులతో పాటు పుర ప్రముఖులు ఉద్యమం చేపట్టారు. దీనికి అధ్యాపకులు కూడా మద్దతు తెలిపారు.




ఈ పరిస్థితులలో వనపర్తిలో పరీక్షా కేంద్రాన్ని తీసివేసి హైదరాబాద్, పాలెం కు మార్చారు. దీనితో విద్యార్థినీ విద్యార్థులు అనేక ఇబ్బందులు పడ్డారు. బాలకృష్ణయ్య విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వానికి లేఖ రాసి కళాశాల సమస్యలను పరిష్కరించి ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరారు.



ఆ తర్వాత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 1984 అక్టోబర్ 9న ఈ కళాశాలలో ప్రభుత్వంలో విలీనం చేశారు. విద్యాభివృద్ధిలో భాగంగా 1986 ప్రాంతంలో కళాశాల తరఫున నూతన విద్యా విధానంపై వనపర్తి ప్రాంతంలోని విద్యాసంస్థలతో ఒక సమావేశం నిర్వహించారు. దాదాపు 30 సంవత్సరాల పాటు పాత భవనంలో కళాశాల కొనసాగింది . 2004వ సంవత్సరంలో ఈ కళాశాలను కొత్త భవనంలోకి మార్చారు ప్రస్తుతం కళాశాల



కొత్త భవనంలో కొనసాగుతుంది ఈ కళాశాలలో బిఎ బిఎస్సి ఎంపీసీ ఎంపీపీ బీఎడ్ బి కామ్ కంప్యూటర్స్ కోర్సులు ఉన్నాయి దాదాపు కళాశాలలో 50 సంవత్సరాలలో 20వేల మంది విద్యార్థులు విద్యార్థులు చదువుకున్నారు . ఈ కళాశాలలో చదువుకున్న వారంతా మంచి స్థానాల్లో ఉన్నారని చెప్పవచ్చు . ఐఏఎస్ ఐపీఎస్,తో పాటు అడిషనల్ కలెక్టర్లు డీఎస్పీలు, న్యాయ మూర్తులు, న్యాయవాదులు, రాజకీయ వ్యాపార ప్రముఖులు ఉన్నారు డాక్టర్లు యాక్టర్లు ఆర్టిస్టులుగా ఉన్నారు. ముఖ్యంగా పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ జి టి స్కూల్ అసిస్టెంట్లు అధిక సంఖ్యలో ఉన్నారు వనపర్తిలో గొప్ప గొప్ప వాళ్ళు చదువుకోవడం జరిగింది. నిజాం కాలంలో సిటీ పోలీస్ కమిషనర్ గా పనిచేసిన కొత్త వారు రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి,వనపర్తిలో చదువుకున్నారు అలాగే తెలంగాణ ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,కూడా పదవ తరగతి వరకు ఇంటర్మీడియట్ వరకు వనపర్తి లోనే చదువుకున్నారు . ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు వనపర్తి ప్రాంతం విద్యా హబ్ గా మారింది ఈ నేపథ్యంలో రాణి లక్ష్మీ దేవమ్మ, డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవం జరుపుకుంటుంది పూర్వ విద్యార్థులంతా ఈ పండుగ జరుపుకుంటున్నారు. ఈ పండుగకు పూర్వ విద్యార్థిని విద్యార్థులు కళాశాల అధ్యాపక బృందం కలిసి ఒక ఆహ్వాన కమిటీతో పాటు అనేక బాధ్యతలు చేపట్టి ముందుకు నడిపిస్తున్నారు. ఈ సందర్భంగా స్వర్ణోత్సవాల సావనీర్ తీసుకొని వస్తున్నారు. స్వర్ణోత్సవాలలో పాత జ్ఞాపకాలను నెమరు వేసుకోవడానికి పూర్వ విద్యార్థిని విద్యార్థులు వనపర్తి కళాశాలకు కదలి రావడానికి సంసిద్ధమవుతున్నారు.

# నాగిరెడ్డి విజయమ్మ సేవలు అభినందనీయం

## - ఇందిర వృద్ధ అనాధ ఆశ్రమాన్ని సందర్శించిన జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కౌన్సిల్ చైర్మన్ శ్రీవాణి



కోదాడ/మునగాల, డిసెంబర్ 21 (సూర్యసేన): మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఉన్న ఇందిర వృద్ధ అనాధాశ్రమాన్ని సూర్యాపేట జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కౌన్సిల్ చైర్మన్ శ్రీవాణి శనివారం ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులను పరామర్శించి వారి యోగక్షమాలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలో ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వల్ల సంతృప్తిని వ్యక్తపరిచి ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అనాధలకు మానసిక వికలాంగులకు తగు రీతిన ఆహారాన్ని ఇవ్వడం పట్ల అభినందించారు. తదుపరి వృద్ధులకు బ్రెడ్లు మరియు గ్లాస్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న వృద్ధులతో పాటలు పాడించి వారితో కాసేపు సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా శ్రీవాణి మాట్లాడుతూ ఆశ్రమం నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ సేవలు అభినందనీయమని అలాగే భవిష్యత్తులో ఆశ్రమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అదేవిధంగా అక్కడ ఉన్న వారిలో కొంతమందికి కనీసం ఆధార్ కార్డులు మరియు ప్రభుత్వం నుంచి పొందే సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కోరిన నేపథ్యంలో తగు చర్యలు తీసుకొని ఆధార్ కార్డులు లేనివారికి ఆధార్ ఇప్పించేలాగా అర్హులైన వారికి ప్రభుత్వం అందించే పెన్షన్లు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాధాకృష్ణమూర్తి, మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్, ఏ ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి, సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ, ఆశ్రమ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, న్యాయవాదులు చింతకుంట్ల రామిరెడ్డి, సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, మురళి, వీరభద్రరావు, లక్ష్మీకాంత్, సత్యనారాయణ, పిల్లై వాస్తు నిర్మాణ్ వెంకట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

ఆదివారం, డిసెంబర్ 22, 2024

# ట్రంప్ మాటల అంతరార్థం....!

అమెరికా అధ్యక్ష పదవికి ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ మరోసారి మన దేశాన్ని బెదిరించాడు. తమ ఉత్పత్తులను దిగుమతి చేసుకొనే ఏ దేశమైనా వాటి మీద పన్నులు విధిస్తే తాము కూడా దెబ్బకు దెబ్బ తీస్తామని అలాంటి దేశాలలో భారత్ కూడా ఉందని ట్రంప్ విలేకర్ల సమావేశంలో చెప్పాడు. తొలిసారి అధికారానికి వచ్చినపుడు చైనాపై వాణిజ్య పోరును ప్రారంభించటమే కాదు. మన దేశం నుంచి చేసుకొనే దిగుమతులపై ప్రాధాన్యత వ్యవస్థ విధానం (జిఎస్‌పి)లో భాగంగా ఇస్తున్న రాయితీలను కూడా రద్దు చేసిన పెద్దమనిషి ట్రంప్. మన దేశాన్ని తమ వలలోకి లాక్కొనేందుకు అంతకు ముందు అమెరికా విసిరిన బిస్కెట్ వంటిది ఆ రాయితీ. ట్రంప్ చర్యకు ప్రతిగా మనం కూడా అమెరికా ఉత్పత్తులపై పన్ను విధింపుకు పూనుకున్నాం. వాటి మీద ప్రపంచ వాణిజ్య సంస్థలో పరస్పరం మూడేసి కేసులు దాఖలు చేశారు. వాటిని పరిష్కరించుకోవాలని కొద్ది నెలల క్రితం ఇరు దేశాలు ఒక అవగాహనకు వచ్చాయి. ఆ స్ఫూర్తిని దెబ్బ తీసేందుకు ట్రంప్ పూనుకున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం అమెరికా నుంచి మనం చేసుకొనే దిగుమతుల కంటే మన ఎగుమతులే ఎక్కువగా ఉండి వాణిజ్య మిగులులో ఉన్నాం. దాన్ని పూడ్చేందుకు తమ వస్తువులను కొనుగోలు చేయాలని లేకుంటే వాణిజ్య పోరుకు దిగుతానని హెచ్చరించటమే ట్రంప్ మాటల అంతరార్థం. పరస్పరం ఇచ్చిపుచ్చుకోవటమనే పదం ఎంతో ముఖ్యం. వారు ఒక సైకిలు పంపితే మేము మరో సైకిలు పంపుతాం. వారు గనుక వంద లేదా రెండువందల శాతం పన్ను విధిస్తే మేమూ అదే చేస్తాం. చైనా, బ్రెజిల్, భారత్ వంటి దేశాలు అలా చేస్తున్నాయన్నాడు. వారు మార్చుకుంటే మంచిది. లేకుంటే మేమూ అదే చేస్తాం అన్నాడు. ప్రపంచ వాణిజ్య సంస్థ సమాచారం ప్రకారం 2023లో రక్షణ చర్యల్లో భాగంగా తృణధాన్యాలపై 193శాతం, పాల ఉత్పత్తుల మీద 188, ఖనిజాలు, లోహాలపై 187, నూనెగింజలు, ఖాద్యతైలాలపై 164, పానీయాలు, పొగాకుపై 150, పండ్లు, కూరగాయలపపై 132, రసాయనాలపై 56, కాఫీ, టీ, సుగంధ ద్రవ్యాలపై 53, చేపలు, వాటి ఉత్పత్తులపై 35 శాతాల చొప్పున అమెరికా దిగుమతి పన్ను విధిస్తున్నది. దాని నిర్వాకం ఇలా ఉంటే ఇతర దేశాలపై ఎదురు దాడికి దిగుతున్నది. జో బైడెన్‌తో మన దేశం కుదుర్చుకున్న అవగాహన ప్రకారం ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై పన్ను తగ్గి ఎగుమతి అవకాశాలు మెరుగుపడతాయని ఆ రంగాల వారు ఆశిస్తుండగా ట్రంప్ చేసిన తాజా ప్రకటనతో పరిస్థితి తిరిగి మొదటికి వస్తుందా అన్న అనుమానం కలుగుతున్నది. అయితే మీ ఇల్లు మా ఇంటికి ఎంత దూరమో మాదీ అంతే అన్న లోకోక్తి తెలిసిందే. అమెరికా లేకపోతే పూట గడవదు అనే పరిస్థితి ఎవరికీ లేదు. అమెరికాతో సహా అన్ని దేశాలూ ఏదో ఒకదాని కోసం ఇతరుల మీద ఆధారపడాల్సినవే. జపాన్ సంస్థ నోమురా అమెరికా అధ్యక్ష ఎన్నికలకు ముందు వెల్లడించిన నివేదికలో ట్రంప్ గెలిస్తే రెండు దేశాల మధ్య ఉన్న వాణిజ్య విభేధాలను పక్కన పెడతాడని, చైనాపై ఆంక్షలను పెంచుతాడని, దాని స్థానంలో భారత్‌ను ముందుకు తెస్తాడని, అది ఎంతో ఉపయోగమని చెప్పింది. ఇక ట్రంప్ గతానికి వస్తే మన దేశం గురించి అన్న మాటలు ఇన్నిన్ని కాదు.అయినప్పటికీ అబ్‌కి బార్ ట్రంప్ సర్కార్ అంటూ ప్రధాని నరేంద్రమోడీ అమెరికా వెళ్లి మరీ అక్కడ ప్రచారం చేసి వచ్చారు.అయితే గత ఎన్నికల్లో ట్రంప్ మట్టికరిచాడు. మోడీ పరువు గంగలో కలిసింది. దిగుమతి పన్నులను భారత్ దుర్వినియోగ పరుస్తున్నదన్నాడు ట్రంప్. ప్రపంచంలో ఎక్కువ మొత్తాలను విధిస్తున్న దిగుమతి పన్నుల చక్రవర్తి వంటి పదాలతో అవమానించాడు. అంతర్జాతీయ లావాదేవీలలో డాలర్‌ను పక్కన పెట్టాలన్న బ్రిక్స్ దేశాలు వెనక్కు తగ్గి అలాంటిదేమీ లేదని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశాడు. లేకుంటే ప్రతికూల చర్యలు తప్పవని బెదిరించాడు. ఇటీవలి సంవత్సరాలలో మనదేశ విదేశీ వాణిజ్య భాగస్వాములలో చైనా, అమెరికా ఒకటి రెండు స్థానాలలో ఉంటున్నాయి. ట్రంప్ ఎన్ని మాటలు మాట్లాడినా అమెరికా అధ్యక్షుడు భారత్‌కు మిత్రుడని, రెండు దేశాల సంబంధాలు మరింతగా విస్తరిస్తాయని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ వంటి వారు పొగుడుతూనే ఉన్నారు. హెచ్1బి వీసాల గురించి అనేక ఊహాగానాలు సాగుతున్నాయి. గడచిన పది సంవత్సరాలలో చూస్తే అవి తగ్గాయి తప్ప పెరగలేదు. అమెరికా విధాన జాతీయ సంస్థ (ఎన్.ఎఫ్.ఏ.పి) సమాచారం ప్రకారం 2014-15లో ఉన్న వీసాల సంఖ్యతో పోలిస్తే ఎనిమిదేళ్ల కాలంలో 75 శాతం తగ్గాయి. అమెరికాలోని మనదేశ కంపెనీల రిక్రూట్‌మెంట్లు కూడా తగ్గాయి. అమెరికాకు అగ్రస్థానమే తన లక్ష్యం అని చెబుతున్న ట్రంప్ అధ్యక్షుడుగా కొలువు తీరాక నిజంగా ఏం చేస్తాడో చూడాల్సి ఉంది. మన దేశం నుంచి చేసుకొనే దిగుమతులపై ప్రాధాన్యత వ్యవస్థ విధానం (జిఎస్‌పి)లో భాగంగా ఇస్తున్న రాయితీలను కూడా రద్దు చేసిన పెద్దమనిషి ట్రంప్. మన దేశాన్ని తమ వలలోకి లాక్కొనేందుకు అంతకు ముందు అమెరికా విసిరిన బిస్కెట్ వంటిది ఆ రాయితీ. ట్రంప్ చర్యకు ప్రతిగా మనం కూడా అమెరికా ఉత్పత్తులపై పన్ను విధింపుకు పూనుకున్నాం. వాటి మీద ప్రపంచ వాణిజ్య సంస్థలో పరస్పరం మూడేసి కేసులు దాఖలు చేశారు.


సూర్యసేన
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9951241048


# తెలుగు భాషకు వేదం సేవలు!





పందొమ్మిదవ శతాబ్ది ఉత్తరార్ధమున భారత దేశమంతటా అన్ని భాషలలో నూతన వికాసానికి తెర లేచింది. పాశ్చాత్య నాగరికత, అంగ్ల విద్య ప్రభావాలు ప్రజల వేష భాషలపై అనూహ్య ప్రభావాలు చూపా యి. ఇందుకు తెలుగు భాష, ప్రజలకు మినహాయింపు ఏమీ లేకుండే.

ఆ సంధి కాలంలో వేంకటరాయ శాస్త్రి ఆగమనము ఆంధ్రవ్మాయమున క్రొత్త యుగమును సూచిక అయింది. వేదం వెంకట రాయ శాస్త్రి అంటే ఒక ప్రాచీన పండితుడిని తప్ప, అయన గొప్పతనం గురించి, ఆయన తెలుగు భాషకు చేసిన అమూల్య, అపూర్వ సేవల గురించి, అయన చూపిన నూతన మార్గాల గురించి నేటి తరంలో చాలా మందికి తెలియదు. కనీసం శాస్త్రి ఏమి రచనలు చేశారో కూడా నేటి సాహిత్యాభిమానులకు తెలియదు. గద్య పద్య నాటక విమర్శకాది విషయములలో శాస్త్రి చూపినా మార్గములు అనేకాలు. నాటి కాలంలో శాస్త్రి గ్రంథములు విమర్శకు గురి అయినట్లు ఆధునికులలో ఎవ్వరి గ్రంథాలు కాలేదన్నది వాస్తవం. సుప్రసిద్ధ పండితుడు, కవి, విమర్శకుడు , నాటకకర్త అయిన వేదం వేంకటరాయ శాస్త్రి...వేంకట రమణశాస్త్రి, లక్ష్మమ్మ దంపతులకు డిసెంబర్ 21, 1853న చెన్నైలో జన్మించారు. 1886లో మద్రాసు క్రైస్తవ కళాశాలలో సంస్కృత పండిత పదవిని 25 సంవత్సరాలు సమర్థవంతంగా నిర్వహించారు. 1887లో బి.ఎ.పరీక్షలలో ఆంగ్లం, సంస్కృతంలలో ప్రథమస్థానంలో ఉత్తీర్ణుడయ్యారు.పరవస్తు చిన్నయసూరికి సహపాఠులైన, సంస్కృతాంధ్రములలో గొప్ప పండితులు అయిన తండ్రి వేంకటరమణ శాస్త్రి ప్రభావం వేంకట రాయ శాస్త్రి పై పడింది. దాని ప్రభావం వ్యవహార భాషా సాంప్రదాయం అనుసరణకు ప్రేరణ అయింది. 1899లో తెలుగు భాషాభిమాని నాటక సమాజాన్ని స్థాపించారు. ఈ సంస్థలో వెంకటరాయ శాస్త్రి వ్రాసిన నాటకాలని ప్రదర్శించేవారు. ఆయన మూల నాటకాలలో 1897లో వ్రాసిన ప్రతాపరుద్రీయ నాటకం, 1901లో వ్రాసిన ఉషా నాటకం ప్రముఖమైనవి. అనేక సంస్కృత నాటకాలను తెనుగించారు.1916లో సూర్యారాయాంధ్ర నిఘంటువుకు ప్రధాన సంపాదకుడుగా కొంతకాలం పనిచేశారు. అముక్తమాల్యద, శృంగార నైషధ తదితర వ్యాఖ్యలు శాస్త్రి పాండిత్యానికి నిలువుటద్దాలు.ఆముక్త వ్యాఖ్య శతాధిక వసంతాల ను చూసింది. 24-6-1920 నాడు ప్రారంభించి 20-10-1920 నాటికి పూర్తి చేసినట్లు ఆయనే తన జీవిత చరిత్రలో సుస్పష్టంగా చెప్పు కున్నారు.ఆముక్తమాల్యద-సంజీవినీ వ్యాఖ్య, భోజ చరిత్రము, శ్రీకృష్ణ దేవరాయ, విజయము-నాటకము కథా సరిత్సాగరము పలు భాగాలు, దశకుమార చరితం, శతక వ్మాయ చరిత్ర - ప్రథమ సంపుటం, చరిత్ర రచన - ప్రథమ భాగం, తెనుగు లఘు వ్యాకరణము వ్యావెూహము తదితరుల అయన ప్రముఖ రచనలు. నాగానందం, బొబ్బిలి యుద్ధం, ఉత్తరరామ చరిత, ఆంధ్ర విక్రమోర్వశీయ, ప్రతాపరుద్రీయ, ఉషా నాటకము ప్రియదర్శికాది నాటకములు, అమర కావ్యం, ఆంధ్ర హితోపదేశము - చంపువు, శ్రీ శారదా కాంచిక, ఆంధ్ర బిల్హణీయము, విక్రమార్క చరిత్రము, కావ్యాలంకార చూడామణి, మేఘ సందేశం వ్యాఖ్యానం, ఉదయన చరిత్రము, భరతాభారత రూపక మర్యాదలు, తిక్కన సోమయాజి విజయము, ఆంధ్రవ్యాకరణ సర్వస్వ తత్త్వము, ఆంధ్ర భాషా సర్వస్వ నియమ కతిపయములు, ఆంధ్ర సాహిత్య దర్పణము, విమర్శ వినోదము, ఆంధ్ర ప్రసన్నరాఘవ విమర్శనము తానాషా అక్కన్న మాదన్నలు, ఆంధ్ర రత్నావళీ నాటిక, సారంగధర చరిత్రము, పుష్పబాణ విలాసం, రసమంజరీ, కుమార సంభవము వ్యాఖ్య, ఉదయన చరిత్రము, పంచ తంత్రం, ఆంధ్ర దశకుమార చరిత్రము తదితర రచనలు గావించారు.

1920లో ఆంధ్ర మహా సభ చేత 'మహెూపాధ్యాయ' బిరుదు పొందారు. 1922లో ద్వారక పీఠ శంకరభగవత్పాదులచేత 'సర్వతంత్ర స్వతంత్ర', 'మహామహెూపాధ్యాయ', 'విద్యాదానవ్రత మహెూదధి' అనే సత్కారాలు పొందారు.1927లో ఆంధ్ర విశ్వకళా పరిషత్తు చేత 'కళా ప్రపూర్ణ' గౌరవంతో సన్మానించ బడ్డారు. 1958లో కుమార సంభవ ప్రబంధకర్త నన్నెచోడుని కవిత్వంపై వీరు రాసిన 'నన్నెచోడుని కవిత్వము' అనే విమర్శనా గ్రంథానికి 'ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి' బహుమతి లభించింది. వెంకటరాయ శాస్త్రి 1929, జూన్ 18న మద్రాసులో మరణించారు.

# బాలసాహిత్యంలో ధ్రువతార...



అవసరాల రామకృష్ణారావు ప్రముఖ సాహితీవేత్త, నవలా రచయిత. తెలుగు సాహిత్యం బతికి బట్ట కట్టినంత కాలం గుర్తుంచుకునే కథా కురు పితా మహుడు ఆయన. 1931, డిసెంబర్ 21న చెన్నైలో జన్మించిన రామ కృష్ణారావు కు బాల సాహిత్యంలో అజరామరంగా నిలిచిన చందమామతో ఆయనకు గల బంధం, అనుబంధం విడదీయరానిది.ఏడు పదుల ఏళ్ళ కిందట తన 15 సంవత్సరాల తొలి సంధ్యలో చంద మామ 1947 జూలై - సంచికలో "పొట్టిపిచిక కథ"తో ప్రారంభిం చింది మొదలు మలి సంధ్యలో 80ఏళ్ళ వయసు వరకు రచనా వ్యాసంగాన్ని కొనసాగించిన విశిష్ట కథా రచయిత. పొట్టి పిచిక కథ ప్రారంభ, ముగిం పులు ఇలా ఉంటాయి. అనగా అనగా ఓ వూర్లో వక పొట్టి పిచిక వుండేది. అదేం చేసింది. ఊరల్లా తిరిగి ఉలవగింజ, చేనల్లా తిరిగి సెనగ్గింజ పెరడల్లా తిరిగి పెసరగింజ ఇల్లాంటివి ఎన్నోగ్గింజలు పోగు చేసుకొని కొట్టి కొట్టి కొండంత రొట్టి చేసుకుంది. చేసుకుని, చింత చెట్టుమీద కూర్చుని, ఆపిచిక ఆ రొట్టెను ఎగరేసుకుంటూ ఎగరేసు కుంటూ, తింటూ ఉంటే, చీమ తలకాయంత ముక్క చెట్టు తొర్రలో పడిపోయింది. అప్పుడు ఈగ ఏం చేసింది. వెంటనే వెళ్లి ఆవు చెవులో దూరి నానా అల్లరి చేసింది. ఆవు ఆ బాధ భరించలేక అతని తన్నింది. తాతకి కోపం వచ్చి అవ్వని కొట్టాడు. అవ్వకు ఒళ్లు మండి పిల్లి మీద వేడి పాలోపింది, పిల్లి కోపం కొద్దీ ఎలక వెంటపడింది. ఎలక భరించలేక బోయ చెప్పులు కొరికింది. బోయ కోపం తీర్చుకోడానికి లేళ్ల కాళ్లను విరగ కొట్టేడు. లేళ్లు కోపంతో రాజుగారి తోటను పాడుచేశాయి. రాజుకి బుద్ధివచ్చి, వడ్డంగిని శిక్షించేడు. వడ్రంగి చచ్చినట్టు చెట్టును నరికి, తొర్ర తవ్వి చీమ తలకాయంత రొట్టె ముక్కను చేతిలో పెట్టాడు. పిచిక మళ్లీ ఎగవేసుకుంటూ ఆ రొట్టె ముక్కను కమ్మగా తిన్నది..ఒక చిన్న ప్రాణి, తాను కష్టపడి సంపాదించుకున్న చిన్న రొట్టె ముక్కను పోగొట్టుకుని, ఎవరి సాయం పొందకపోయినా, పట్టిన పట్టువిడువని చిన్ని జీవి నైజం, చివరకు అనుకున్నది సాధించిన వైనంకు సంబంధించిన కథ ఇది.'పొట్టి పిచిక కథ' రచనే తన విజయ సూత్రం అవుతుందని ఆనాడు, ఏనాడూ అనుకోలేదని చెప్పేవారు. పదిహేనేళ్ల ప్రాయంలో రాసిన, ఈ కథ ఇచ్చే సందేశం నిజంగా అద్భుతం. వెయ్యి పైగా రచనలు చేసి, తల వంచక, కలం దించక తెలుగు కథకుడిగా కొనసాగిన సుదీర్ఘ సాహితీ వ్యాసంగంలో పక్షులతో జంతువులతో మనుషుల్ని కలిపి సామాజికాంశాల్ని అలవోకగా కథా వస్తువులుగా చేసు కోవడానికి చందమామ పత్రికనే భూమిక అని చెప్పేవారు. చందమామ కథ ఇచ్చిన ఊపుతో తాను రాసిన సుప్రసిద్ధ పిల్లల రచనల్లో 'కేటూ డూప్లికేటూ,' 'మేథ మేట్రిక్స్,' మూడు భాగాలూ, 'ఆంగ్రేజీ మేడీజీ,' 'ఆంగ్రేజీ యమ ఈజీ' వంటి అరడజను రచనలు భాగమని కూడా ఆయన ఘనంగా చెప్పుకున్నారు. తెలుగులో నవలలు, కథలు వెయ్యికి పైగా రాసి వన్నెకెక్కిన కథా రచయితగా పేరు తెచ్చుకున్నారు. ఆయన తుని ఎస్సార్ ఉన్నత పాఠశాలలో లెక్కలు, సైన్సు బోధించారు. ఒరిస్సాలో ఇంగ్లీషు రీడర్‌గా పని చేశారు. విశాఖ పట్నంలో ఇంగ్లీషు లెక్చరర్‌గా పనిచేశారు. వృత్తి జీవితమంతా ఆంగ్ల భాష బోధించినా, తెలుగు భాషపై ఉన్న వ్యామోహంతోనే దశాబ్దాల కాలంలో వెయ్యికి పైగా రచనలు మాతృ భాషలోనే చేశారు.ఆధునిక సమాజం తెస్తున్న మార్పుల్లో కొన్నింటికి దూరంగానే ఉన్నానని అంగీకరించారు.తను పాటించే నీతికి విరుద్ధమని తోచిన సందర్భాలలో, ప్రచురణకు పంపకుండా ఎన్నో రచనలను ఆయన అముద్రితంగా ఉంచుకున్నారు."మనం మనుష్యులం, సహజీవన సౌభాగ్యం, ఇంకానా అంతరాలు?, అదుగో మావయ్య, ఆ వెనకే మేరీ, సంపెంగలూ, సన్న జాజులూ, మేం చేసిన తప్పు మీరూ చేస్తారా?, అది ప్రశ్న, ఇది జవాబు, హెడ్మిస్ట్రెస్ హేమ లత, పేక ముక్కలు, కథావాహిని, గణిత విశారద, కేటూ, డూప్లికేటూ, అర్థమున్న కథలు, రామ చిలుక, మోహన రాగం, మేథమే ట్రిక్స్-1, మేథ మేట్రిక్స్-2, మేథమే ట్రిక్స్-3, అంగ్రేజీ మేడీజీ" తదితర రచనలు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం (1969), తెలుగు విశ్వ విద్యాలయం హాస్య రచయిత పురస్కారం (1994), జ్యేష్ఠ లిటరరీ అవార్డు ( 1998), కొలసాని చక్రపాణి అవార్డు (1999), ఢిల్లీ తెలుగు ఎకాడమీ ఉగాది పుర స్కారం (2000), ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తెలుగు వైభవం పురస్కారం (2004) తదితర అవార్డులు, పురస్కారాలు ఆయనకు లభించాయి. చందమామకు తన చివరి కథలు పంపి, బాల సాహిత్యానికి తన అవసరం తీరిందనుకున్నారేమో, అవసరాల 2011, నవంబర్ 28 న హైదరాబాదులో తుది శ్వాస విడిచి, ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

# భారతీయ మహిళా సంస్కృతికి నిలువుటద్దం చీరకట్టు...



అనాదిగా భారత ఉపఖండ సాంస్కృతిక వారసత్వానికి, నేతన్నల హస్తకళా నైపుణ్య వికాసానికి పెట్టింది పేరు మహిళలు ధరించే సప్తవర్ణాల చీర. ఎలాంటి కుట్లు లేకుండా పొడవైన పలు అద్భుత డిజైన్లతో చీరను మహిళలు నడుం చుట్టు ధరించి, కొంగును భుజాన వేసుకొని చక్కటి సింగులతో కాళ్ల వరకు వేలాడే విధంగా బొడ్లో చెక్కుకుని, శరీరానికి హత్తుకునే విధంగా జాకెట్ ధరించి మహిళల అందాలను ద్విగుణీకృతం చేసే చీర మన భారతీయతకు మరుపురాని చిహ్నం. చీర కట్టు, నుదుటిన బొట్టు, కళ్లకు కాటుకతో భారతీయత ఉట్టిపడే సనాతన సాంప్రదాయం మన స్త్రీ సమాజానికే వన్నె తెచ్చి పెడుతున్నది. నేడు మార్కెట్లో రెండు, మూడు వందల రూపాయల విలువ చేసే కాటన్ చీరల నుంచి మొదలుకొని, లక్షల విలువ కలిగిన పట్టు చీరల వరకు పలు రకాలైన, ఆకర్షణీయ డిజైన్లతో చీరలు మహిళల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. భారతీయ వివాహ, ఇతర శుభకార్యాల్లో మహిళలు, బాలికలు అందమైన, ఆకర్షణీయమైన చీరలను ధరించి ఆ శుభ వేడుకలకు ఆనంద రంగులను అద్దడం చూస్తున్నాం. ఇద్దరు మహిళలు కలిస్తే తప్పనిసరిగా చీరల ప్రస్తావనలు రాక మానవనేది కఠిన వాస్తవం. ఇండస్ వ్యాలీ సంస్కృతిగా క్రీస్తుకు పూర్వం 2,800 - 1,800 కాలంలో ప్రారంభంపైన చీర కట్టు నేటికీ అంతే ఆదరణను కలిగి ఉంటున్నది. నవ్య చీరల రూపం క్రీ పూ 300ల్లో రావటం, క్రీ శ 1200ల్లో చీరలు నేసే పరిశ్రమలు ఏర్పడడం, బ్రిటీష్ పాలన సమయంలో 1600-1940ల్లో చీరలకు ఆధునిక రూపం ఇవ్వడం, 1950ల్లో సినిమాల ద్వారా చీర కట్టు ప్రచారం కావడం, 2015 నుంచి ప్రపంచ చీరల దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతోంది. మహిళలు చీరలను దాదాపు 80 రకాలుగా ధరించడం గమనిస్తున్నాం. నేడు ఇండియాతో పాటు పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్ లాంటి దేశాల్లో చీరలను ధరించడం మన మహిళలకు అలవాటుగా మారింది. చీర కట్టులో మహిళలు అందంగా కనిపించడం, చీరలు స్త్రీ సమాజ చిహ్నాలుగా మారడం గమనిస్తున్న ప్రపంచ మానవాళి ప్రతి ఏట 21 డిసెంబర్‌న "ప్రపంచ చీరల దినోత్సవం (వరల్డ్ సారి డే)" పాటించడం ఆనవాయితీగా మారింది.

# పార్లమెంటరీ సంప్రదాయాలకేదీ మన్నన?

పార్లమెంటు ఉభయ సభల్లోనూ, ఆవరణలోనూ గడచిన మూడు రోజులు చోటు చేసుకున్న సంఘటనలు సభ్యసమాజాన్ని విస్తుపోయేలా చేశాయంటే అతిశయోక్తి కాదు. అధికార, విపక్ష సభ్యుల ఆరోపణలు, ప్రత్యారోపణల మధ్య సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలగడమే కాదు, ఈ ఆందోళనలు శ్రుతిమించి పార్లమెంటు ప్రాంగణంలో సభ్యులు ఒకరినొకరు తోసుకోవడం, కొందరు గాయాలపాలు కావడం.. దరిమిలా పోలీసు స్టేషన్లకు వెళ్లి పరస్పరం కేసులు పెట్టుకోవడం ప్రజాస్వామికవాదులను కలవరానికి గురి చేసింది. అంతకుమించి, ఈ గలభాకు, అల్లర్లకు భారత రాజ్యాంగ నిర్మాత, ఆర్థికవేత్త, సంఘ సంస్కర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను కేంద్ర బిందువుగా చేసుకోవడం విచారకరం, గర్హనీయం. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మంగళవారం రాజ్యసభలో మాట్లాడుతూ అంబేద్కర్ పేరును పదే పదే జపించే బదులు, దేవుడిని తలచుకున్నా ఏడేడు జన్మల స్వర్గప్రాప్తి లభించేదంటూ వ్యాఖ్యానించారని, ఇది అంబేద్కర్‌ను అవమానించడమేనని కాంగ్రెస్ సభ్యులు ఆ మరునాడు సభలో ధ్వజమెత్తారు. ఇందుకు అమిత్ షా క్షమాపణ చెప్పడంతోపాటు, రాజీనామా చేయాలని పట్టుబట్టడంతో గలభా మొదలైంది. హెూం మంత్రి వ్యాఖ్యల తాలూకు వీడియోను సైతం కాంగ్రెస్ పార్టీ విడుదల చేసింది. అంతటితో ఆగని విపక్ష పార్టీలు దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించాయి. ప్రతిపక్ష సభ్యుల దాడిని అడ్డుకునేందుకు అధికారపక్ష సభ్యులు.. హెూం మంత్రి ప్రసంగంలోని కొన్ని పదాలను మాత్రమే తీసుకుని కాంగ్రెస్ దేశాన్ని తప్పుదోవ పట్టిస్తోందంటూ ఎదురుదాడి మొదలుపెట్టడంతో పరిస్థితి వేడెక్కింది. తాను అంబేద్కర్‌ను అవమానించలేదని, ఆయన పట్ల తనకూ, తమ పార్టీకీ ఎంతో గౌరవముందనీ అమిత్ షా స్పష్టం చేసినా, ప్రధాని సైతం జోక్యం చేసుకుని అంబేద్కర్ పట్ల తమకున్న గౌరవప్రపత్తులను వెల్లడించినా ఆందోళనలు ఆగలేదు. ఈ నేపథ్యంలో గతంలో అంబేద్కర్ పట్ల కాంగ్రెస్ వ్యవహరించిన తీరును ప్రధాని సహా ఎన్‌డిఎ సభ్యులు సోదాహరణంగా ఏకరవు పెట్టడం మొదలుపెట్టడంతో రెండు రోజులుగా ఉభయ సభలూ స్తంభించిపోయాయి. దీనికి కొసమెరుపుగా, పార్లమెంటు ఆవరణలో జరిగిన గలభా, తోపులాట ప్రజాస్వామ్యానికే తలవంపులు తెచ్చిపెట్టేదిలా ఉంది. ఈ సంఘటనలో ఇద్దరు బిజెపి ఎంపిలు గాయపడి ఆస్పత్రి పాలుకాగా, తోపులాటలో తాను కిందపడి గాయపడ్డానంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే చెప్పుకొచ్చారు. లోక్‌సభలో విపక్ష నేతపై అధికారపక్ష సభ్యులు హత్యాయత్నం కేసు పెట్టడం, ప్రతిగా తమ పార్టీ అధ్యక్షుడిపై అనుచితంగా ప్రవర్తించారంటూ కాంగ్రెస్ సభ్యులు సైతం కేసు పెట్టడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. పార్లమెంటు సాక్షిగా గత కొన్ని రోజులుగా జరిగిన పరిణామాలు భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రతిష్ఠను మసకబారేలా చేశాయనడంలో సందేహం లేదు. డాక్టర్ అంబేద్కర్ కేంద్రంగా సాగుతున్న ఈ గలభా, అల్లర్లు ఆయనకూ, ఆయన ఆశయాలకూ మచ్చతెచ్చేవే. తన సుదీర్ఘమైన రాజకీయ ప్రస్థానంలో అంబేద్కర్ కాంగ్రెస్ సహా అన్ని రాజకీయ పక్షాల ఏకపక్ష, స్వార్థపూరిత, దళిత వ్యతిరేక, కులపక్షపాత ధోరణులను ఎండగడుతూనే వచ్చారు. ఈ విషయంలో ఆయన పార్టీలపరంగా ఎలాంటి సానుకూల ధోరణినీ కనబరచలేదు. ఒక పార్టీకి ఆయన దగ్గరని కానీ, మరొక పార్టీకి దూరమని గానీ చెప్పలేం. అలాంటిది, ఆయన మరణానంతరం అంబేద్కర్ సిద్ధాంతాలనూ, ఆశయాలను అన్ని పార్టీలూ అందిపుచ్చుకుని, వాటి సాధన కోసం కృషి చేస్తున్నామని, దళిత బడుగు బలహీన వర్గాల ఉద్ధరణ కోసం పాటు పడుతున్నామని చెప్పుకోవడం చూస్తూనే ఉన్నాం.

## అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి

**- మతోన్మాదుల నుండి దేశాన్ని రక్షించుకోవాలి**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**





**సూర్యాపేట టౌన్, డిసెంబర్ 21 (సూర్యసేన) :** రాజ్యాంగ నిర్మా త అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన అవమానకర వ్యాఖ్యల బాధాకరమని, తక్షణమే ఆయనను మంత్రివర్గంలో నుండి బర్తరఫ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అమిత్ షా అహంకార పూరితమైన ,తిరస్కార స్వరంతో అమిత్ షా మాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందన్నారు. భారతదేశ లౌకిక ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు. ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలనిడిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని, సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు. తక్షణమే అతన్ని బర్తరఫ్ చేయాలన్నారు. భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని చెప్పారు. భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు. అమిత్ షా , బిజెపి పార్టీ వారి ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ,ఇది మరోసారి రుజువయిందన్నారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్ ,బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం , సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు , ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు. మతోన్మాదుల నుండి దేశానికి ప్రమాదం పొంచి ఉందని అమిత్ షా విద్వేషాలకు కారకుడని విమర్శించారు. తక్షణమే అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని చేసే వరకు సిపిఎం ఉద్యమాలను కొనసాగిస్తుందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కో లిశెట్టి యాదగిరిరావు, పారేపల్లి శేఖర్ రావు, ములకలపల్లి రాములు, నాగారపు పాండు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవాలయంలో పూజలు

**- దేవాలయం లో మౌళిక వసతులు కల్పించాలి**



**సూర్యాపేట టౌన్, డిసెంబర్ 21 (సూర్య సేన):** సూర్యాపేట పట్టణం లోని తాళ్ల గడ్డ లోని ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవాలయంలో శనివారం గౌడ సంగం కుల పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్ ఆధ్వర్యంలో దేవాలయం లో కుల పెద్దలు దేవాలయం చైర్మన్ బైరు వెంకన్న గౌడ్, లైన్స్ క్లబ్ సర్వీస్ చైర్మన్ కుమ్మరికుంట్ల లింగయ్య జై గౌడ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ సూర్యాపేట గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కేక్కి రేణి నాగయ్య తో కలిసి పూజలు చేశారు. ఈ సందర్భంగా పంతంగి వీరస్వామి గౌడ్ అయన మాట్లాడుతు సూర్యాపేట పట్టణనికి చెందిన ఐతగాని మల్లయ్య కుమారుడి వివాహ మహెూత్సవం సందర్భంగా దేవాలయం లో తోరణాలతో అలంకరణ చేసి కుల పెద్దలతో కలిసి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించిన్నట్లు చెప్పారు. ఇంద్రవెల్లి ముత్యాలమ్మ ఆశీస్సులు ప్రజలకు ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. దేవాలయం లో భక్తుల సౌకర్యర్థం మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ను కోరారు. ఎంతో పేరు గాంచిన ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవాలయం అభివృద్ధి లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఐతగాని మల్లయ్య కుమారుడు డాక్టర్ సందీప్ గౌడ్ వివాహ మహెూత్సవం సందర్భంగా అయన నివాసంలో మామిడి తోరణాల అలంకరణ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి ముత్యాలమ్మ గుడి చైర్మన్ బైరు వెంకన్న గౌడ్ సూర్యాపేట లైన్స్ క్లబ్ సర్వీస్ చైర్మన్ కుమ్మరికుంట లింగయ్య జై గౌడ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ సూర్యాపేట జిల్లా గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కెక్కిరేణి నాగయ్య గౌడ్,రాపర్తి శ్రీనివాస్ గౌడ్ కౌన్సిలర్,రాపర్తి శ్రీనివాస్ గౌడ్,బూర బాల సైదులు గౌడ్, కెక్కిరేణి ఆనంద్ గౌడ్,రాపర్తి రాము,నర్సింగ్ నాగరాజు,రాపర్తి సైదులు,బైరు నాగరాజు,కెక్కిరేణి యాదగిరి, రాపర్తి జానయ్య,దుర్గయ్య, రమేష్, లక్ష్మయ్య, సైదులు, నాగరాజు, నాగేందర్,సైదులు, పాపయ్య, రమేష్,పర్శి, దేవేందర్,నగేష్, మహేష్, అంజయ్య,పాల సైదులు,మరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా పడి పూజ

**- అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ**

**- అధిక సంఖ్యలో పాల్గొన్న మాలదరణ స్వాములు, భక్తులు**

**- అభిషేకం, అర్చనలు చేసిన పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి**



**సూర్యాపేట సిటీ, డిసెంబర్ 21 (సూర్యసేన):** భక్తి పారవశ్యంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని పిసిసి సభ్యులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట పట్టణంలోని శభరి నగర్ లో ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి నిర్వాహకులు యర్రంశెట్టి ఉపేందర్, వెంపటి పురుషోత్తం, తోట నర్సయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఏర్పాటు చేసిన ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు, పూలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా పిసిసి సభ్యులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ కార్తీక మాసంలో దీపారాధన చేసి పూజలు చేస్తే స్వామి వారి ఆశీస్సులు పొంది ప్రతి ఫలం పొందుతారని అన్నారు. వంటి పూట భోజనంతో అనునిత్యం పూజలు చేస్తూ కఠిన దీక్షలు చేస్తున్న వారికి అయ్యప్ప స్వామి వారి ఆశీషులు తప్పక ఉంటాయన్నారు. నిష్టతో పూజలు చేసి, ఎల్లవేళలా స్వామి వారి కృపకు పాత్రులు కావాలన్నారు. ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి పడి పూజ ఏర్పాటుకు శ్రీకారం చుట్టి గత 37 రోజులుగా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేస్తున్న ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి నిర్వాహకులు యర్రంశెట్టి ఉపేందర్, వెంపటి పురుషోత్తం లను ప్రత్యేకంగా అభినంచారు. ఆధ్యాత్మిక జీవితంతో వ్యక్తి సన్మార్గంలోకి వస్తారని ఆయన అన్నారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు. లోకాలను కాపాడే ఆ అయ్యప్ప స్వామి అనుగ్రహముతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పవిత్రమైన అయ్యప్పస్వామి మాలధారణకు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటుదని ఆయన తెలిపారు. అత్యంత భక్తిశ్రద్ధలతో లోక కల్యాణం కోసం పూజ కార్యక్రమలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. హరిహరసుతుడు అయ్యప్పస్వామి అనుగ్రహముతో ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని వారు తెలిపారు. స్వాములు అందరూ కలిసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం మాలదారణ స్వాములను పేరు పేరున ఆప్యాయంగా పలకరించారు.

### పద్మ భువన రాగాలు మరింత వికసించాలి

**- మాజీ ఎస్.బి.ఐ మేనేజర్ శ్రీనివాస్ గూడూరు**




**రంగారెడ్డి, డిసెంబర్ 21 (సూర్యసేన):** స్వర ఝరి భువన సంగీత లహరి 67వ సంచిక పద్మ భువన రాగాలు సంస్థ అధ్యక్షులు ఏఎస్ సోమయాజులు జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన సంగీత విభావరి మరిన్ని పద్మాలు వికసించే విధంగా కృషి చేయాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ డిప్యూటీ మేనేజర్ గూడూరు శ్రీనివాస్ అన్నారు. విదేశాలలో ఉంటూ స్వదేశానికి వచ్చిన గూడూరు శ్రీనివాస్ ఫౌండర్ చైర్మన్ ఎస్పీబీ మ్యూజికల్ ఇంటర్నేషనల్ యూఎస్ఏ మాట్లాడుతూ బహుగళ గాయని భువన రాధ చేసే ఏ కార్యక్రమమైనా నభూతో నభవిష్యతి అనే విధంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ సింగర్ ఎం తిరుపతి ఆత్మీయ అతిథిగా పాల్గొనగా డి నరసరాజు డి మురళీకృష్ణ భాను కస్తూరి ఆర్వీ లక్ష్మి శ్రీమతి రజిత రమప్రద వ్యాఖ్యాత ముతుకు మల్లి మనోహర్ తమ గానాలను వినిపించారు .ఎస్ జె బి ఎస్ ఎల్ అడ్మిన్ ఈ బి కుటుంబరావు ఈ కార్యక్రమంలో పాల్గొనగా కార్యక్రమ వ్యాఖ్యాతగా మతుకుమల్లి మనోహర్ సీనియర్ జర్నలిస్ట్ దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించారు. కరవోకే సహకారం మల్లాది ఉష అందించారు.

## భక్తి శ్రద్ధలతో ధనుర్మాస ఉత్సవాలు



**హుజూర్నగర్ ప్రతినిధి, డిసెంబర్ 21 (సూర్యసేన):** స్థానికంగా అతి పురాతనమై వెలుగొందుతున్న శ్రీ వేణుగోపాల, శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇట్టి దేవాలయంలో పన్నెండు మంది వైష్ణవ అల్వార్లు కొలువై ఉండటం ఒక విశిష్టత. రామానుజుల వారి విగ్రహం ఎంతో ప్రాశస్యంగా ఉంది. ఒకే పీఠం మీద రుక్మిణి సత్యభామ సమేతంగా శ్రీ వేణుగోపాల స్వామి మూలమూర్తిగా ఉండటం ఈ దేవాలయం విశిష్టత. ఇట్టి సందర్భంగా శనివారం గరుడ వాహన సేవ జరిగింది. దేవాలయంలో ఉన్న పలు రకాల వాహనాలపై ప్రతి శనివారం స్వామి సేవ చేయడం ప్రాముఖ్యత సంతరించుకుంది. భక్తులే బోయులుగా కీతా మల్లికార్జున రావు, విజయలక్ష్మి దంపతులు ఇట్టి వాహన సేవను జరిపించారు. సీతా లక్ష్మణ సమేతంగా రామచంద్ర స్వామి, గోదాదేవి మండపంలో భద్ర పీఠంపై వేంచేసి పూజలు జరిపారు. మహిళలు హారతులతో దేవాలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు. ఉదయం భక్తుల గోత్రనామాలు, విష్ణు సహస్రం, గోదా, రామానుజ అష్టోస్తోత్రం చేశారు. మహిళలు తిరుప్పావైని శ్రావ్యంగా గానం చేశారు. భక్తుల జై శ్రీమన్నారాయణ, జయ జయ ధ్వనాలతో, ఆలయ ప్రాంగణం మార్మోగింది. ధనుర్మాసం సందర్భంగా దేవాలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో, మామిడి, పూలతో అలంకారం చేసారు. ఇట్టి కార్యక్రమంలో దేవాలయం ఈ.వో గుజ్జుల కొండారెడ్డి, కోట సూర్య ప్రకాష్ రావు, పొనుగుబాటి అశోక్, గుండా రమేష్ వంకాయల పద్మ, స్థానాచార్యులు, ఆలయ అర్చకులు మురళీ కృష్ణమాచార్యులు మొదలు గారు పాల్గొన్నారు.

### సన్నిధానంలో అన్నదానం అభినందనీయం



**కోదాడ రూరల్, డిసెంబర్ 21 (సూర్యసేన):** సన్నిదానంలో గాలి శ్రీనివాస నాయుడు ఆద్వర్యంలో అన్నదానం నిర్వహించడం అభినందనీయమని పలువురు దాతలు అన్నారు. శనివారం సన్నిధానంలో అన్న దాతగా స్వామి పుల్లయ్య దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామి పుల్లయ్య మాట్లాడుతూ డిసెంబర్ 23 న సన్నిధానంలో మాపడిపూజా కార్యక్రమాన్ని ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే కార్యక్రమంలో సర్వ మాలధారణ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు. మహపడిపూజతో పాటు శివునికి ప్రత్యేక పాలభి షేకం కూడా జరిపించబడును అని తెలిపారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించాలి

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్**



**సూర్యాపేట టౌన్, డిసెంబర్ 21 (సూర్యసేన):** గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సూర్యాపేట పట్టణంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ను లబ్ధిదారులకు పట్టాలు మాత్రమే పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారని ప్రభుత్వం వెంటనే లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్లూరి గోవిందు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 804 మంది లబ్ధిదారులకు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పట్టాలు ఇచ్చారు తప్ప ఇళ్లను కేటాయించకపోవడంతో లబ్ధిదారులు సంవత్సర కాలం నుండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు వచ్చిందన్న సంతోషం పేదల్లో కనపడటం లేదని గతంలో సూర్యాపేట ఎమ్మెల్యేగా ఉన్న జగదీశ్ రెడ్డి మంత్రిగా ఉన్నారని నేడు ప్రభుత్వం అధికారం కోల్పోవడంతో ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారని ఆయనే వెంటనే కలగజేసుకొని పేదలందరికీ ఇండ్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణమే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని పట్టాలు ఇచ్చిన పేదలకు ఇండ్లు కేటాయించాలన్నారు. గత సంవత్సర కాలంగా ఇండ్లు కేటాయిం చకపోవడంతో ఇండ్లు శిథిలావస్థలోకి చేరాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లలో పనులు పూర్తి కాలేదని కొన్ని పనులు పూర్తి అయిన మొత్తం ధ్వంసం చేయబడి ఉన్నాయని ప్రభుత్వం తక్షణమే కాంట్రాక్టర్ తో మాట్లాడి ఇళ్లను పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసి లబ్ధిదారులకు కేటాయించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోసిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, పట్టణ కమిటీ సభ్యులు మామిడి పుల్లయ్య, మామిడి సుందరయ్య, గంగపురి శశిరేఖ, పిట్టల రాణి, వట్టే ఎర్రయ్య, మాధగోని మల్లయ్య, నాయకురాలు బిక్షమమ్మ, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వద సువార్త స్వస్థత సభల పోస్టర్స్ ఆవిష్కరణ




**సూర్యాపేట, 21 డిసెంబర్ (సూర్యసేన):** సూర్యాపేట పట్టణ కేంద్రంలోని రెవ. డా. ధరవత్ లాకు నాయక్ రేణుక రీచ్ ఇండియా చర్చ్ నందు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా లు కన్వీనర్లు గా 2025 జనవరి నెలలో తేది 12,13,14 ఆది, సోమ, మంగళవారం లలో సహెూదరులు హ్యారీ గోమ్స్ ప్రసంగికులుగా హ్యారీ గోమ్స్ మినిస్ట్రీస్ వారి ఆశీర్వద సువార్త స్వస్థత సభలు సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు జరిగే సభల పోస్టర్స్ ను సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ గౌరవ అధ్యక్షులు, మన్నా చర్చ్ సీనియర్ దైవజనులు బిషప్ సాల్మన్ రాజు, గౌరవ సలహాదారులు రెవ. డా. పి. జాన్ మార్క్, రెవ. మిట్టగడుపుల హాజర్య, సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్, నియోజకవర్గం అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్ లు ప్రార్థించి విజయవంతం చేయాలనీ పిలుపునిస్తూ పోస్టర్స్ ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో రెవ. డా. రెమడాల రూబెన్, పాస్టర్ జి. బాబు రావు, పాస్టర్ రాజా బాబు, రెవ. డా. పంది మార్క్, చివ్వేంల అధ్యక్షులు రెవ. గుగులోత్ బాలాజీ నాయక్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ. ఏర్పుల క్రిస్టోఫర్,బానోత్ సుధాకర్,దానియేలు నాయక్, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### మహా మండల పూజను విజయవంతం చేయాలి

**- ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు బొలిశెట్టి కృష్ణయ్య**




**కోదాడ అర్బన్, డిసెంబర్ 21 (సూర్యసేన) :** కోదాడ పట్టణ పరిధి హుజూర్నగర్ రోడ్డులోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈనెల 26న నిర్వహించు మహా పడిపూజను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు బొలిశెట్టి కృష్ణయ్య కోరారు. శనివారం ఆలయ ప్రాంగణంలో పడిపూజ మహెూత్సవం కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శివాలయం పూజారి, ఆలయ డైరెక్టర్లు ఎదులాపురం శ్రీనివాసరావు, వంకాయలపాటి నరసయ్య, కంచుకొమ్ముల సైదులు, రాము పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం



**ఎల్ బి నగర్, డిసెంబర్ 21 (సూర్యసేన) :** హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ హాజరయ్యారు. చైర్మన్ చెకోలేకర్ లక్ష్మీ శ్రీనివాస్, వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ నేలపాటి రామారావు, బుడ్డ సత్యనారాయణ, శివాజీ, కిషన్ సింగ్, ప్రత్యూష, శివాజీ, ఎండి షకిల్, జగదీష్, మస్రత్ సుల్తానా, ఎం సాయిరాం, కృష్ణ, రాజేందర్ రెడ్డిలను అభినందించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు వినియోగదారులకు కూడా అందుబాటులో వ్యవసాయ ఉత్పత్తులు అందించేలా పాలకవర్గం చూడాలన్నారు.

# సహజ సిద్ధ వ్యవసాయ" విభాగంలో జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి



**హుజూర్నగర్ ప్రతినిధి, డిసెంబర్ 21 (సూర్యసేన):** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కోదాడ కెసిఆర్ హైస్కూల్ నందు నిర్వహించిన జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన నందు "సహజ సిద్ధ వ్యవసాయ" విభాగంలో జిల్లాస్థాయి ద్వితీయ బహుమతిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల విద్యార్థులు బి చెన్నకేశవులు, వి నవీన్ లు గెలుపొందిన సందర్భంగా వారిని పాఠశాలలో నేడు ప్రధానో పాధ్యాయులు బట్టు మధు ఉపాధ్యాయులు అభినందించారు సహజ సిద్ధ వ్యవససాయం" విభాగంలో సృజనతో విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టు జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి సాధించడం ఆనందదా యకమన్నారు. విద్యార్థుల గైడ్ టీచర్ బి భానుమతి మరియు సైన్స్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను అభినందించారు అనంతరం జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ఆహారోత్సవం పురస్కరించుకొని మంచి ఆహారపు అలవాట్లు పెంపొందించేందుకు సమతుల ఆహారం, పోషక విలువలతో కూడిన వంటకాలను ప్రదర్శించి అవి ఏ ఏ పదార్థాలతో ఎలా చేస్తారో వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏం సైదులు, రషీద్ ఖాన్, జానకి రాములు, ఆర్ శౌరి, కె వెంకటేశ్వరరావు, వై జానయ్య, కె వెంకటరెడ్డి, బికోజీ, ఎం యాదగిరి, టి రామ్మూర్తి, ఏం బాలు, కె శ్రీనివాస్ రెడ్డి, కె శ్రీనివాసరావు, షేక్ లాల్ బి, విజయలక్ష్మి, జి సరస్వతి, వెంకటేశ్వర్లు, సరిత పాల్గొన్నారు.

# బ్యాంకు లోకి వెళ్లి వేట కొడవళ్ళు కత్తులతో దాడి

## - పెళ్లి గొడవ పాత కక్షలు టార్గెట్.. ఒకరు గాయపడింది ఇతరులు

**రంగారెడ్డి, డిసెంబర్ 21 (సూర్యసేన):** పెళ్లి బరాత్ లో జరిగిన గొడవల దృష్టిలో పెట్టుకున్న వ్యక్తి స్నేహితులతో కలిసి దాడి చేయడంతో కేసు సంబంధం లేని ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. ఈ ఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపేట ఎన్టీఆర్ నగర్ నివాసి పగిళ్ల పురుషోత్తం,తట్టి అన్నారం నివాసి బొడ్డు మహేష్ స్నేహితులు. 2022 లో జరిగిన పురుషోత్తం పెళ్లి బరాత్ లో మహేష్ గొడవపడ్డాడు. పురుషోత్తం బీరు బాటిల్ తో దాడి చేశాడు. దీనిపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యింది. మహేష్, పురుషోత్తం, పై కక్ష పెంచుకున్నాడు. ఇద్దరూ రాజీ కుదుర్చుకోవడానికి అంగీకరించారు. రాజీలో భాగంగా మహేష్ కు నాలుగు లక్షలు చెల్లించేందుకు పురుషోత్తం అంగీకరించారు. శుక్రవారం నాడు హయత్ నగర్ కోర్టుకు రావాల్సి ఉంది. బొడ్డు మహేష్ తాను సూర్యాపేటలో ఉన్నానని కోర్టు కానిస్టేబుల్ కు చెప్పి హాజరు కాలేదు. దీనితో పురుషోత్తం తన స్నేహితులైన సికింద్రాబాద్ నివాసి రాము,తట్టి అన్నారం నివాసి నాగరాజు, బాలు, శీను, ఆంజనేయులుతో పాటు మరో ఇద్దరు కలిసి కొత్తపేట మోహన్ నగర్ లోని అమరావతి వైన్స్ లో మద్యం తాగుతున్నారు. అప్పటికే వీరిపై నిఘా పెట్టిన మహేష్ తన స్నేహితులు బాబు నందనవనము నివాసి, సురేందర్ అలియాస్ సూరి, బెల్లి భరత్ మరో ఇద్దరితో కలిసి వారిపై సినీ పక్కీలో వేట కొడవళ్ళు కత్తులతో దాడి చేశారు .పురుషోత్తం తప్పించుకుని పారిపోయాడు. గడ్డం మోని రాజు( 28) తట్టిఅన్నారం నివాసం పాశం నాగరాజు (28 )దాడి నుంచి తప్పించుకునేందుకు ఎదురుగా ఉన్న ఏయూ బ్యాంకు ఫైనాన్స్ కార్యాలయంలోకి వెళ్లారు. వీరిని వెంబడించిన నిందితులు వేట కొడవళ్ళు కత్తులతో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. దాడికి పాల్పడిన వారిలో సురేందర్ గతంలో జరిగిన హత్య కేసులో నిందితుడు. గాయపడిన వారు స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు పురుషోత్తం చైతన్యపురి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బాయ్స్ హై స్కూల్ లో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

## - డిజిటల్ షో ద్వారా శ్రీనివాస రామానుజన్ జీవిత విశేషాలు వివరణ





**కోదాడ ప్రతినిధి, డిసెంబర్ 21 (సూర్యసేన) :** పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి (డిసెంబర్ 22) వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం నాడు పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంఇఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సలీం షరీఫ్ పాల్గొని శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు. శుద్ధ గణితం, గణిత విశ్లేషణ, సంఖ్యాశాస్త్రం, అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు కనుగొనడం ద్వారా గణిత శాస్త్ర అభివృద్ధికి శ్రీనివాస రామానుజన్ ఎనలేని కృషి చేశారని తెలియజేశారు. శ్రీనివాస రామానుజన్ జీవిత విశేషాలు గణిత శాస్త్ర అభివృద్ధికి చేసిన కృషిని డిజిటల్ షో ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు పాండురంగ చారి, ఎస్ కె. ఖా జా మియా, వేణు కుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, లింగయ్య, హేమలత, వీర బ్రహ్మ చారి, చిన్నప్ప, జానకిరామ్, రవి, శ్రీనివాస్, బడుగుల సైదులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**సూర్యాపేట కలెక్టరేట్, డిసెంబర్ 21 (సూర్యసేన) :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ డా. పి. రాంబాబు పాల్గొని కేక్ కట్ చేసి, కేకును ఉద్యోగులకు తినిపించి మాట్లాడారు. జిల్లాలోని ఉద్యోగులందరికి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉద్యోగులంతా కలసి మెలసి ఉండి ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను క్షత్ర స్థాయిలో సక్రమంగా ప్రజలకు




అంధించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆత్మీయంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో టి.ఎన్.జి.వోస్ యూనియన్, సూర్యపేట జిల్లా అద్యక్ష, కార్యదర్శులు ఎస్కే.జానీమియా, దున్న శ్యామ్, ఏఒ సుదర్శన్ రేడ్డి, డి ఎం హెచ్ ఓ కోట చలం, డి టి డబ్ల్యు ఓ కొమ్ము శంకర్, సి. పి. వో ఎల్. కిషన్, డిఎండబ్ల్యూఓ, టీజీవో వైస్ ప్రెసిడెంట్ జగదీష్ రెడ్డి, జిల్లా హార్టీకల్చర్ అధికారి నాగయ్య, కె. శ్రీనాద్, ఎం.సైదులు, ఏ.సతీష్, ఏ.సైదులు, బి.వెంకటయ్య, పి. శోభారాణి, నిఖిలేశ్వరి, నాల్గవ తరగతి ఉద్యోగులు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్ నందు

# నల్గొండ జోనల్ స్పోర్ట్స్ మీట్

## - ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ పి. రాంబాబు, డి.ఎస్.పి జి. రవి







**సూర్యాపేట, డిసెంబర్ 21 (సూర్య సేన):** సూర్యాపేట పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్లో నల్గొండ సూర్యాపేట జోనల్ స్పోర్ట్స్ మీట్ ఖమ్మం రోడ్డు లోని బిబి గూడెం శ్రీ చైతన్య సిబిఎస్ ఇ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ పి. రాంబాబు, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జి. రవి, డిఇవొ అశోక్ లు హాజరై వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ స్పోర్ట్స్ మీట్ వేడుకలకు నల్గొండ సూర్యపేట అన్ని బ్రాంచీల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పి. రాంబాబు మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని అందించి పోటీ తత్వాన్ని పెంచి విజయాన్ని సాధించే విధంగా విద్యార్థులకు స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నందుకు శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ స్పోర్ట్స్ మీట్ నందు ఇండోర్ గేమ్స్ అవుట్ డోర్ గేమ్స్ తోపాటు యాక్టివిటీస్ ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ ఎం. శ్రీధర్ రావు, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం. సుధాకర్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ బి. జయరాం, సి ఏ సి ఎస్. వెంకటేశ్వర్లు, జోనల్ కోఆర్డినేటర్ నాగేందర్, ఆర్ ఐ సుజాత, అసిస్టెంట్ జోనల్ కోఆర్డినేటర్ ఎం. నాగేశ్వరరావు, శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ డీన్స్, ఇం ఛార్జిలు మరియు శ్రీ చైతన్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పోటీలను విజయవంతం చేయండి


## - ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఆరిఫుద్దీన్



**రంగారెడ్డి, డిసెంబర్ 21 (సూర్యసేన):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 22వ తేదీ ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్రంలోని నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్టణంలో మొట్ట మొదట సారిగా నిర్వహిస్తున్న తెలంగాణ క్రాస్ కంట్రీ పోటీలను జయప్రదం చేయాలని ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఆరిఫ్ ఉద్దీన్ కోరారు. శనివారం నాడు హైదరాబాదు లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలకు సంబంధించిన క్రీడాకారులు కోచ్ లు క్రీడాభిమానులు అధికారులు ప్రజాప్రతినిధులు సంస్థలు వివిధ ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా పోటీలను విజయవంతం చేయాలని కోరారు. కల్వకుర్తిలో పోటీలను నిర్వహిస్తున్న అథ్లెటిక్ అసోసియేషన్ వారికి ప్రభుత్వానికి ఈ సందర్భంగా డాక్టర్ ఆరిఫ్ ఉద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు.

# సరస్వతి పుత్రునికి గజ్జి మధుసూదన్ చేయూత

## - పీజీ పూర్తి చేసేందుకు రూ.40 వేలు నగదు సహాయం



**మాడ్గులపల్లి, డిసెంబర్ 21 (సూర్యసేన):** నిరుపేద కుటుంబానికి చెందిన యువకుడికి చదువు పైన ఉన్నటువంటి శ్రద్దను చూసి సరస్వతిదేవి సంబరపడి అక్కునచేర్చుకున్నప్పటికీ ఉన్నత విద్యను అభ్యసించేందుకు ధనలక్ష్మి కటాక్షం పొందలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న విద్యార్థి ఉన్నత చదువులకు అవసరమైన ఆర్థిక సహాయం అందించేందుకుముందుకు వచ్చి మరోసారి తమ దాతృత్వాన్ని ప్రదర్శించారు శ్రీసోమేశ్వరధార్మిక పరిషత్, చిరుమర్తి శివాలయం కమిటీ చైర్మన్ గజ్జి.మధుసూదన్-అమృతవల్లి, దంపతులు.మాడ్గులపల్లి మండలం చిరుమర్తి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన నక్క నవీన్ తండ్రి నక్క సైదులు మృతి చెందడంతో ఎలాగో ఆలా ఉన్నత విద్యను పూర్తి చేశాడు. పీజీపూర్తి చేసేందుకు అవసరమైన డబ్బులు లేకఇబ్బందిపడుతున్నాడు.స్థానికుల ద్వారా విషయంతెలుసుకున్నగ్రామానికి చెందిన సామజిక వేత్తశ్రీసోమేశ్వర ధార్మికపరిషత్ అధ్యక్షులు, శివాలయ కమిటీ చైర్మన్ గజ్జిమధుసూదన్- అమృతవల్లి దంపతులు నక్క నవీన్ నాలుగు సంవత్సరాలు బీటెక్ పూర్తి చేసేందుకు ప్రతి ఏడాది రూ.10,000 ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. శనివారం ఈ ఏడాది అందించనున్న రూ.10,000, రూపాయల నగదును శనివారం శ్రీసోమేశ్వర ధార్మిక పరిషత్ అధ్యక్షులు గజ్జి మధుసూదన్ చేతులమీదగా అందజేశారు. నక్క నవీన్ పీజీ పూర్తి చేసేందుకు 40 వేలు నగదు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచినశ్రీసోమేశుధార్మిక పరిషత్ అధ్యక్షుడు, శివాలయం కమిటీ చైర్మన్, గజ్జి మధుసూదన్ - అమృతవల్లి దంపతులకు నవీన్ తో పాటు నవీన్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేయగా గ్రామస్తులు అభినందించి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సోమేశ్వర ధార్మిక పరిషత్ ప్రధాన కార్యదర్శి కూరెళ్ల వెంకటాచారి,తో పాటు వల్లోజు ప్రసాద్, గొట్టిపర్తి బచ్చయ్య, అవిరెండ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తేజ పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు






**కోదాడ ప్రతినిధి, డిసెంబర్ 21 (సూర్యసేన) :** పట్టణంలోని స్థానిక తేజ టాలెంట్ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జన్మదినం డిసెంబర్ 22ను పురస్కరించుకొని శనివారం గణితశాస్త్ర దినోత్సవంను నిర్వహించుకున్నారు. పాఠశాలలో మ్యాథ్స్ గార్డెన్ ను ఏర్పాటు చేసుకున్నారు. గార్డెన్ యందు గణితానికి సంబంధించిన అన్ని రకాల ఆపరేషన్, సూత్రాలు జియోమెట్రికల్ షేప్స్, ను ప్రదర్శించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు పాఠశాల ఆవరణంతట విద్యార్థులు కలియ తిరుగుతూ, గణితాన్ని నిత్య జీవితాన్ని అన్వయించుకున్నారు. పాఠశాలలో ఒక్కొక్క విద్యార్థి సగటున ఎన్ని లీటర్ల నీరు త్రాగుతారో డ్రింకింగ్ వాటర్ ట్యాంక్ ద్వారా తెలుసుకొని వివరించారు. రెండో తరగతి నుండి పదో తరగతి వరకు విద్యార్థులు ఆద్యాంతం అందరిని అలరించారు. రోజంతా రామానుజన్ జీవిత విశేషాలు, అతని ఫార్ములాలు గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అప్పారావు, వైస్ ప్రిన్సిపల్ సోమనాయక్, ఇన్చార్జులు రామ్మూర్తి, రేణుక గణిత క్లబ్ మెంబర్, గణిత విద్యార్థులు, ఉపాధ్యాయులు గోపి, రఘు, వీరభద్రం, నవ్య, పద్మజ, రాంబాబు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం









**సూర్యాపేట క్రైమ్, డిసెంబర్ 21 (సూర్య సేన):** ప్రపంచ ధ్యాన దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పి అధ్వర్యంలో శనివారం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీసు సిబ్బందితో ధ్యాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ధ్యాన కేంద్ర శిక్షకులు పోలీసు సిబ్బంది ధ్యానం చేయించడం జరిగింది. ఈ ధ్యాన శిక్షణ కార్యక్రమంలో 250 మంది సిబ్బంది పాల్గొని ధ్యానం చేశారు. అదనపు ఎస్పీ నాగేశ్వరరావు మాట్లాడుతూ శారీరక దృఢత్వంతో పాటు మానసిక దృఢత్వం కూడా కలిగి ఉండాలని సిబ్బంది ఒత్తిడిని అధిగమించడానికి వీలైనప్పుడు ధ్యానం యోగా లాంటి కార్యక్రమాలు చేయాలని సూచించారు.
AR DSP నరసింహ చారి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఆర్ఎస్ఐలు ఎస్సైలు, AR సిబ్బంది, SB, DCRB, షీ టీమ్స్, సూర్యాపేట పట్టణ PS సూర్యాపేట రూరల్ PS, చివ్వెంలా పిఎస్ పెన్పహాడ్ పిఎస్ సిబ్బంది పాల్గొన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ధ్యాన కేంద్రం శిక్షకులు పాల్గొన్నారు.

### ధ్యానంతోనే సంపూర్ణ ఆరోగ్యం

అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని సాహితీ హై స్కూల్ సూర్యాపేట నందు జ్ఞానవిద్య కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షీ టీం ఎస్సై నీలిమ విచ్చేసి ప్రారంభించారు. ఎస్సై నీలిమ మాట్లాడుతూ సమాజంలోని వ్యక్తుల వేర్వేరు కారణాల వలన జీవన విలువలు ధ్వంసమై మానవ సంబంధాలు, నైతిక జీవన విధానాలు దెబ్బతీస్తున్నాయని తెలిపారు. రూపాయి ఖర్చు లేకుండా రోజుకు ఒక గంట కేటాయించి యోగా ధ్యానంపై దృష్టి పెడితే ఆనందకరమైన సంపూర్ణ జీవితం లభిస్తుందని తెలిపారు. ధ్యాన గురువులు పాటి మహేందర్ రెడ్డి చే జ్ఞానవిద్యపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ యోగ,ధ్యానం వలన డ్రగ్స్ కు, మధ్యం మత్తు పానీయాలకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహితి హై స్కూల్ కరస్పాండెంట్ తీగల ఉపేందర్ రావు, అక్షర ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి రుద్రాంగి కాళిదాసు, షేక్ యూసుఫ్, యలగందుల రామకృష్ణ, పాటి సంధ్య, మద్ది వినయ్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలి

## - దీక్షా శిబిరాన్ని సందర్శించిన బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు

**సూర్యాపేట కలెక్టరేట్ డిసెంబర్ 21 (సూర్య సేన):** సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరుగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ 2023 సెప్టెంబర్ నెలలో సమ్మె చేస్తున్నప్పుడు అప్పటి పిసిసి అధ్యక్షుడు నేటి ముఖ్యమంత్రి సమ్మె శిబిరానికి హాజరై మాట్లాడుతూ అప్పటివరకు పేస్కేల్ ఇస్తామని అలాగే అందులోని రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి ఉన్నారని అట్టి హామిని తక్షణమే అమలు చేయాలని ఆయన కోరారు.
సుమారు 18 సంవత్సరాల నుండి మన జిల్లాలో 784 మంది బరువు రాష్ట్ర వ్యాప్తంగా 19600 మంది పైగా ఉద్యోగులు పాఠశాల విద్యా యొక్క మెరుగు కోసం ఎంతో కృషి చేస్తున్నారని వారిలో చాలా మంది ఆర్థిక విరగబడి ఉన్నారని అందువల్ల అప్పటికి ఉద్యోగికి జీవిత పది లక్షల రూపాయలు ఆరోగ్య బీమా పది లక్షల రూపాయల వరకు సాగరు కల్పించాలనికల్పించాలని సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు



పదవి విరమణ చేస్తున్న వారికి మరియు చేసిన వారికి బెనిఫిట్స్ కింద 20 లక్షలు అందించాలని ప్రభుత్వ మరియు విద్యాశాఖ నియామకాలలో వేటిజి సౌకర్యం కల్పించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ విధానాన్ని తీసివేయాలని గత 12 రోజులు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న సమ్మెకు బీసీ యొక్క సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు సంఘీభావం తెలిపారు.

# కరీంనగర్ కాంగ్రెస్‌లో విబేధాలు



**కరీంనగర్ డిసెంబర్, 21 (సూర్యసేన ప్రతినిధి):** కరీంనగర్ కాంగ్రెస్‌లో విభేదాలు బయటపడ్డాయి. అసెంబ్లీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి పురుమళ్ల శ్రీనివాస్ మంత్రి పొన్నం ప్రభాకర్ తీరుపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. పనిలో పనిగా పార్లమెంట్ ఇన్ చార్జి వెలిచాల రాజేందర్ రావుపై కూడా విమర్శలు చేశారు. డీసీసీ కార్యాలయంలో కార్యకర్తలతో రహస్యంగా సమావేశమై పార్టీ నాయకత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు, ఆరోపణలు చేయడం కాంగ్రెస్ లో కలకలం సృష్టిస్తుంది.అసెంబ్లీ ఎన్నికల ముంగిట బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరి చివరి నిముషంలో టికెట్టు దక్కించుకున్న పురుమల్ల శ్రీనివాస్ మూడో స్థానంలో నిలిచారు. ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారానికి కూడా దూరంగా ఉండిపోయారన్నది బహిరంగ సత్యం. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత క్రమంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో పురుమల్ల ప్రాధాన్యత రోజురోజుకు తగ్గిపోయిన సంగతి అనేక సందర్భాల్లో తేటతెల్లమైంది.రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ కు సన్నిహితంగా ఉంటూ వచ్చిన పురుమల్ల శ్రీనివాస్ తనకు తన నియోజకవర్గంలో, పార్టీలో గాని ఎటువంటి ప్రాధాన్యత దక్కడం లేదంటూ తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. సీనియర్ మంత్రి శ్రీధర్ బాబు నగరానికి వచ్చిన సందర్భంగా సమాచారం అందజేసేలా చూస్తున్నానని.. మంత్రి పొన్నం ప్రభాకర్ సహా ఇతర మంత్రులు, ముఖ్య నేతలెవరు వచ్చినా కూడా నియోజకవర్గ ఇన్ చార్జిగా తనకు మాటమాత్రంగా కూడా ఇవ్వడం లేదంటూ మదనపడుతూ వస్తున్నారు.పురుమల్ల శ్రీనివాస్ ను నమ్మి ఆయన వెంట కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరూ కూడా ఇప్పుడు ఆయనతో కలిసి నడిచేందుకు కూడా ఆసక్తి చూపకపోవడాన్ని పురుమల్ల జీర్ణించుకోలేక పోయారు. ఇటీవల జరిగిన ప్రజాపాలన సంబరాల సందర్భంగా కూడా పురుమల్ల శ్రీనివాస్ కు సమాచారం లేకపోవడంతో ఇన్ చార్జి, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సూచన మేరకు చివరి నిముషంలో నగర అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తానే చొరవ తీసుకొని సమావేశం నిర్వహించాల్సి వచ్చింది. దీంతో అసలు ఏం జరుగుతుందో. తెలియక తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్న పురుమల్ల ఎట్టకేలకు తన మనసులో మాట కార్యకర్తల ముందు పెట్టాలనే నిర్ణయంతో డీసీసీ కార్యాలయంలో లంచ్ మీటింగు ఏర్పాటు చేశారు.కాంగ్రెస్ పార్టీలో ఏం జరుగుతోంది అసలు.. ఉజ్వల పార్కు టెండర్ ఎవరికి దక్కింది... చేగుర్తి ఇసుక క్వారీ ఎవరికి దక్కింది... ఊటూరు ఇసుక క్వారీలో ఏం జరుగుతోంది.. మినరల్ ఫండ్ కింద మూడు కోట్ల రూపాయలను కేవలం ఒక చోటనే ఎందుకు పెట్టాల్సి వచ్చింది... ఇంకా చాలా ఉన్నాయి. బయటకు తీయాలంటే.... అంగబలం, అర్థబలం ఉందని విచ్చలవిడిగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదు... ఈ అన్యాయాలను.. అక్రమాలను ఇకపై సహించబోం... అంటూ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ చార్జి పురుమల్ల శ్రీనివాస్ నిప్పులు చెరిగారు.అధికార పార్టీలో కీలక నేతగా ఉన్న పురుమల్ల శ్రీనివాస్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఉద్దేశించినవేనని కార్యకర్తలు చెబుతున్నారు. నియోజకవర్గ ఇన్ చార్జిగా తనకు కనీస గౌరవం కూడా ఇవ్వడం లేదని.. ప్రొటోకాల్ కూడా పాటించడం లేదని, కార్యకర్తలకు కూడా పనులు జరగడం లేదని, తాము ఎక్కడకు పోవాలి.. ఎవరిని కలువాలన్నది కూడా అర్థం కాకుండా పోయిందంటూ పురుమల్ల వాపోయారు.ఎవరు వస్తారో తెలియదు.. ఎవరు పోతారో తెలియదని, నేతలు వచ్చినప్పుడు సమాచారం ఇస్తే పది మంది కార్యకర్తలు వచ్చి నాయకుల వెన్నంటి ఉంటేనే కదా పార్టీలో ఉత్సాహం కనబడేది, ఎవరికి వారే యమునా తీరేలా ఉంటే మరోసారి నగరంలో పార్టీ ఎలా బలపడుతుందని అంటున్నారు.. ఇక్కడ పార్టీని పట్టించుకోరని, పని చేస్తానంటే తనకు సహకరించరని కార్యకర్తలు దయనీయ స్థితిలో ఉన్నా ఎవరూ పట్టించుకోరని పురుమల్ల శ్రీనివాస్ తన ఆవేదన వెళ్ళగక్కారుఅన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్నట్టుగా కరీంనగర్ కార్యకర్తల పరిస్థితి ఉందని పురుమల్ల వాపోయారు. నామినేటెడ్ పదవులు ఎవరికి వస్తున్నాయో కూడా తెలియదన్నారు. ఏడాది క్రింద సుడా చైర్మన్ ఇచ్చారు.. గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఇచ్చారు.. డైరెక్టర్ పదవులను కూడా భర్తీ చేస్తే పది మందికి లాభం జరిగేది.. మార్కెట్ కమిటీ ఇప్పటికీ పెండింగ్ పెట్టారు.. అదీ కూడా నియమిస్తే మరో పది మందికి అవకాశం లభించేది కదా...గిద్దె పెరుమాళ్ళ గుడి, సాయి బాబా, బ్రహ్మంగారి గుడి, వెంకటేశ్వర దేవస్థానం సహా అనేక చోట్ల నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తే ఈ రోజు నగరంలో కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా ఉండేవారంటూ పురుమల్ల గుర్తు చేశారు. తన పొరపాట్లు ఉంటే చెప్పాలని.. సరిదిద్దుకోవడానికి తాను సిద్ధంగా ఉన్నానంటూ సంకేతాలు ఇచ్చారు.నగరానికి మంజూరైన 3 కోట్ల రూపాయలలో తలా పది లక్షలు కేటాయిస్తే కార్యకర్తలు సంతోషించే వారని.. అలా కాకుండా మల్కాపూర్ వద్ద కేవలం ఒక ప్రైవేటు నిర్మాణం అవసరాల కోసం 2.70 కోట్ల రూపాయలు కేటాయించడం ఎంత వరకు సమంజసమని పురుమల్ల సూటిగా ప్రశ్నించారు. బాలాజీ ఫంక్షన్ వద్ద పనులు పెట్టారని.. కార్యకర్తలకు సమాచారం ఇవ్వకుండా ఎవరికీ తెలియకుండా ఇలా చేయడం సమంజసం కాదని పురుమల్ల ఎత్తిచూపారు.మంత్రి పొన్నం ప్రభాకర్ రెండుసార్లు పార్లమెంట్, రెండుసార్లు అసెంబ్లీకి చేశారని.. ఆ సమయంలో నియోజకవర్గ సమావేశాలకే మంత్రి పొన్నమే సభాధ్యక్షత వహించారని పురుమల్ల శ్రీనివాస్ గుర్తు చేశారు.

# సినిమాల కోసం పవన్ శాఖలు త్యాగం

**హైదరాబాద్ డిసెంబర్, 21 (సూర్యసేన ప్రతినిధి):** గత ఏడాది కాలంగా రాజకీయాలకే పరిమితం అయ్యారు పవన్ కళ్యాణ్.సంక్రాంతికి ఎన్నికల ప్రచారంలోకి దిగిన పవన్.. ఇప్పటివరకు పూర్తిస్థాయిలో సినిమాలపై దృష్టి పెట్టలేదు. ఇప్పుడు నాగబాబు వచ్చిన తరువాత రిలాక్స్ కావాలని భావిస్తున్నారు. మెగా బ్రదర్ నాగబాబు ఎప్పుడు మంత్రివర్గంలోకి వెళ్తారు? ఆయనకు ఇచ్చే శాఖలు ఏంటి? హోంశాఖ ఇస్తారా? సినిమాటోగ్రఫీ శాఖ కేటాయిస్తారా? ఇలా బలమైన చర్చ నడుస్తోంది. మరోవైపు మార్చి వరకు మంత్రి పదవి దక్కే ఛాన్స్ లేదని కూడా ప్రచారం నడుస్తోంది. నేరుగా మంత్రిగా కంటే.. ఎమ్మెల్సీ అయిన తరువాత మంత్రి పదవి ఇవ్వాలని పవన్ పట్టుబడుతున్నట్లు సమాచారం. మరోవైపు నాగబాబు కొద్ది రోజుల్లోనే మంత్రి పదవి తీసుకుంటారని కూడా ప్రచారం నడుస్తోంది. పవన్ కళ్యాణ్ పెండింగ్ సినిమాలపై దృష్టి పెడతారని.. వీలైనంత త్వరగా వాటిని పూర్తి చేసే అవకాశం ఉందని.. అందుకే నాగబాబును క్యాబినెట్ లోకి తీసుకుంటారని మరో ప్రచారం అయితే మాత్రం ఉంది.పవన్ చేతిలో రెండు మూడు సినిమాలు ఉన్నాయి. అవి వందల కోట్ల రూపాయల బడ్జెట్ తో రూపొందించాల్సినవి. వీలైనప్పుడు సినిమా షూటింగ్లకు పవన్ హాజరవుతున్నారు. కానీ దానికి సమయం చాలడం లేదు. మరోవైపు పవన్ వద్ద పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి తో పాటు అటవీ శాఖ వంటి కీలక శాఖలు ఉన్నాయి. వాటికి పాలనాపరమైన సమయం ఎక్కువగా కేటాయించాల్సి ఉంటుంది. అందుకే సినిమా షూటింగ్లకు విలువైన సమయాన్ని కేటాయించలేకపోతున్నట్లు తెలుస్తోంది. నాగబాబు క్యాబినెట్లోకి వస్తే తనకు కొంత వెసులుబాటు దొరుకుతుందని పవన్ ఆశిస్తున్నట్లు సమాచారం. నాగబాబు మంత్రివర్గంలోకి వచ్చిన తరువాత కాస్త రిలాక్స్ అయినా సరే.. అన్ని సినిమాల షూటింగ్ లు పూర్తిచేయాలని పవన్ కళ్యాణ్ పట్టుదలగా ఉన్నట్లు సమాచారం.పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్రానికి డిప్యూటీ సీఎం. ఆపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, అటవీ, పర్యావరణం వంటి ఐదు శాఖలు ఉన్నాయి. పవన్ కళ్యాణ్ తన శాఖల విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటారు. అన్నింటిని అధికారుల కే వదిలేయరు. తన ఆలోచనలకు తగ్గట్టు వ్యవహరిస్తుంటారు. అయితే ఇప్పుడు నాగబాబు ఎంట్రీ తో కీలకమైన అటవీ శాఖను ఆయనకు విడిచి పెట్టేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం. మరోవైపు నాగబాబు సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తి కావడంతో.. సినిమాటోగ్రఫీ శాఖను ఆయనకే విడిచి పెడతారని తెలుస్తోంది. అయితే కందుల దుర్గేష్ వద్ద ఒక పర్యాటక శాఖ మిగులుతుంది. నాగబాబు కు సినిమాటోగ్రఫీ శాఖ వదిలిపెట్టనుండడంతో.. మరో శాఖను ఆయనకు సర్దుబాటు చేసేందుకు ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. మరి అది ఎంతవరకు కార్యరూపం దాల్చుతుందో చూడాలి.



# సందేశాత్మక చిత్రాలకే రేట్ల పెంపునకు అనుమతి

**హైదరాబాద్ డిసెంబర్, 21 (సూర్యసేన ప్రతినిధి):** ఇకపై తెలంగాణలో బెన్ ఫిట్‌షోలు ఉండవని, బెన్‌ఫిట్ షోకు అనుమతి ఇవ్వాలంటే దేశ భక్తి లేదా తెలంగాణ చరిత్రకి సంబంధించిన సిని మా అయితే బాగుంటుదని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంక ట్‌రెడ్డి అన్నారు. మేసేజ్ ఓరియెంటెడ్ సినిమా ల విషయం వేరు, పుష్ప2 సినిమా వేరని, ఈ సినిమాను తాను కూడా చూశానని ఆయన పే ర్కొన్నారు. సంధ్య థియేటర్ ప్రమాదంలో గా యపడిన సికింద్రాబాద్ కిమ్స్‌లో చికిత్స పొం దుతున్న శ్రీతేజను పరామర్శించేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సాయంత్రం సికింద్రా బాద్ కిమ్స్ ఆస్పత్రికి వెళ్లారు. శ్రీ తేజ్ తండ్రికి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రూ. 25 లక్షల చెక్‌ను మంత్రి కోమటిరెడ్డి అందించారు. శ్రీ తేజ్ కు టుంబానికి అన్ని రకాల సాయం అందిస్తామని శ్రీ తేజ్ తండ్రికి కోమటిరెడ్డి హామీ ఇచ్చారు. తన సొంత ఖర్చులతో రేవతి పిల్లలిద్దరికీ చదువులు చెప్పిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ ఆ కుటుంబం నుంచి ఒక్క పైసా తీసుకోవద్దని ఆస్పత్రి వారికి కూడా చెప్పానని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

### తొక్కిసలాటలో రేవతి చనిపోయింది

ఈనెల 4వ తేదీన పుష్ప 2 బెనిఫిట్ షో కోసం సంధ్య థియేటర్‌కు మృతురాలు రేవతి, భాస్కర్, వారి పిల్లలు శ్రీ తేజ, సాన్విక వెళ్లారని మంత్రి పేర్కొన్నారు. ఈ క్రమంలోనే హీరో అల్లు అర్జున్ బౌన్సర్లతో అక్కడికి వచ్చారని, అక్కడే ఉన్న అన్ని థియేటర్లకు వచ్చిన సినిమా ప్రియులు అల్లు అర్జున్‌ను చూడటానికి వచ్చిన సమయంలో తొక్కిసలాట జరిగిందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ఈ తొక్కిసలాటలో రేవతి చనిపోయిందని, ఆమె కుమారుడు కోమాలోకి వెళ్లారని వెంటనే ఆస్పత్రికి తీసుకువచ్చినప్పటికి రేవతిని వైద్యులు బ్రతికించలేకపోయారని మంత్రి చెప్పారు. బాబు ప్రస్తుతం వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్నారని, రేవతి ఆత్మ శాంతి కలగాలని కోరుకుంటున్నానని మంత్రి పేర్కొన్నారు. పేద ఆర్య వైశ్య కుటుంబంలో జన్మించిన భాస్కర్ ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తెలిపారు. వద్దన్నా వచ్చి థియేటర్లో హడావుడి చేసిన హీరో మీద కేసు నమోదు అయ్యిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కేసు కోర్టు పరిధిలో ఉన్నందున తాను కామెంట్ చేయనని మంత్రి తెలిపారు. అబ్బాయి ఆరోగ్యం చాలా విషమంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. ఇక నుంచి నో బెనిఫిట్ షోస్ అని, ఏదేమైనా దేశ చరిత్రకు సంబంధించి, ఇంకేదైనా దేశం గురించి తీసిన సినిమా అయితే ఆలోచిస్తామని మంత్రి వెల్లడించారు. పుష్ప 2తో ఇంకా బెనిఫిట్ షోలు రద్దు అని ఆయన చెప్పారు. తాను కూడా పుష్ప 2 చూసానని, కానీ, ఇక సినిమాలు చూడొద్దని నిర్ణయించుకున్నానని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. సినిమాలతో యువత చెడిపోతుందని ఆయన అన్నారు. ఇకపై సినిమా హీరోలు నిబంధనల ప్రకారం నడుచుకోవాలన్నారు. పోలీసులు అనుమతి ఇవ్వకపోతే సినిమా వాళ్లు బయటకు వెళ్లొద్దని, షోలు చేయడానికి బయటకు వచ్చి ఓపెన్ టాప్ కార్లలో తిరగవద్దని, ఇంకోసారి ఇలాంటి చర్యలు పునరావృత్తం కావొద్దని, సినిమా ఇండస్ట్రీని ప్రోత్సహిస్తామని, అందరూ హీరోలు, నిర్మాతలు కో ఆపరేట్ చేయాలని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు.



## నాగ సాధు అవతార్‌లో
# భయపెడుతూ



తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2', ఇది 2021లో హిట్ అయిన ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్. అశోక్ తేజ దర్శకత్వంలో మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్ నిర్మించిన ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. నాగ సాధు పాత్రలో తమన్నా స్టన్నింగ్ పోస్టర్స్ సినిమాపై ఆసక్తిని పెంచాయి. అయితే తమన్నా భాటియాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఓదెల 2 నిర్మాతలు ఆమెను పెరోషియస్ నాగ సాధు అవతార్‌లో చూపిస్తూ సరికొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు.


పోస్టర్‌లో ఆమె పుర్రెలపై ధైర్యంగా నడుస్తున్నట్లు కనిపించారు, రాబందులు పైన ఎగురడం ఆసక్తికరంగా వుంది. ఈ అద్భుతమైన పోస్టర్ చిత్రంలో ఆమె పాత్ర పవర్‌ఫుల్ స్వభావాన్ని సూచిస్తోంది. ఓదెల 2 చిత్రాన్ని భారీ బడ్జెట్, హై క్యాలిటీ ప్రొడక్షన్ వాల్యూస్‌తో రూపొందిస్తున్నారు. ఎంగేజింగ్ కథనాలతో థ్రిల్లింగ్ యాక్షన్‌ను చూపించడంలో పాపులరైన సంపత్ నంది ఈ చిత్రాన్ని సూపర్ విజన్ చేస్తున్నారు.

# ఓటీటీలో ఇండియన్ 3 సినిమా..?



భారతీయ సినిమాని ప్రపంచ స్థాయిలో నిలబెట్టిన దర్శకుడు ఎవరంటే కచ్చితంగా ఎస్ ఎస్ రాజమౌళి అనే అంటారు. కానీ, ఒకప్పుడు విఎఫ్ఎక్స్, కమర్షియల్ సినిమా విషయంలో భారతీయ సినిమాని హాలీవుడ్ లో సెట్ చేసిన డైరెక్టర్ శంకర్ అని చెప్పవచ్చు. శంకర్ అప్పట్లోనే తమిళ్ ఇండస్ట్రీలో పాన్ ఇండియా సినిమాలు చేశారు. కానీ, ఇటీవల శంకర్ తీస్తున్న సినిమాలు అతని అభిమానులను నిరాశ పరుస్తున్నాయి. ప్రతి సినిమాలో ఏదో ఒక కొత్తదనం ఉంటుందని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తారు. అయితే, డైరెక్టర్ శంకర్ ఇప్పుడు తన వరుస సినిమాలతో డిజాస్టర్స్ ని అందిస్తున్నారు. హీరో విజయ్ నటించిన స్నేహితుడు సినిమా మొదలుకానుంచి ఇటీవల రిలీజ్ అయిన కమలహాసన్ ఇండియన్ 2 వరుసగా థియేటర్ వద్ద బోల్తా కొడుతున్నాయి. ఈ కారణంగానే ఇండియన్ 3 మూవీ థియేటర్లో విడుదల కాకుండా నేరుగా ఓటీడీలో నేరుగా రిలీజ్ అవుతుందని నెట్టింట రూమర్స్ వస్తున్నాయి. ఇండియన్ 3 సినిమా నేరుగా నెట్ ఫ్లిక్స్ వేదికగా రిలీజ్ కానుందని బాగా ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ఇదే నిజం అయితే ఇది డైరెక్టర్ శంకర్ కు పెద్ద అవమానం అని చెప్పవచ్చు. ఈ రూమర్స్ ని ఖండిస్తూ డైరెక్టర్ శంకర్ ఇటీవల తమిళనాడులో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఇండియన్ 3 గురించి ఆసక్తికర విషయాలు చెప్పారు. ఈ సినిమా కచ్చితంగా థియేటర్స్ లోనే విడుదల అవుతుందని క్లారిటీ ఇచ్చారు. అంతేకాకుండా.. ఇండియన్ 2 సినిమాకి ఇలా నెగటివ్ రెస్పాన్స్ వస్తుందని అనుకోలేదని చెప్పారు. కానీ, ఇండియన్ 3 మాత్రం కచ్చితంగా వర్కౌట్ అవుతుందని శంకర్ ధీమా వ్యక్తం చేశారు. ఇండియన్ 3 చిత్రాన్ని థియేటర్స్ లోనే రిలీజ్ చేస్తామని శంకర్ క్లారిటీ ఇచ్చారు. దీన్ని బట్టి చూస్తే ఈ సినిమా ఖచ్చితంగా ఓటిటిలో రిలీజ్ కాదని పూర్తిగా తెలుస్తోంది.


# ఈ సినిమాలో కథే హీరో : అనన్య నాగళ్ల



వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్'. రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహించారు. అనన్య నాగళ్ల, సీయా గౌతమ్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణారెడ్డి నిర్మించారు. క, పొలిమేర 2, కమిటీ కుర్రోళ్లు చిత్రాలతో విజయాలు అందుకున్న వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం ఈనెల 25న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ సక్సెస్ రైడ్ ప్రెస్ మీట్ ని నిర్వహించారు. ప్రెస్ మీట్ లో వంశీ నందిపాటి మాట్లాడుతూ "శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్ ట్రైలర్‌కి మంచి స్పందన వచ్చింది. 3 మిలియన్ డిజిటల్ వ్యూస్ ని క్రాస్ చేయడం విశేషం. ఈ సినిమాలో కథే హీరో. కథని నమ్మే ఈ సినిమాతో ముందుకు వెళు_న్నాను. ఇది సస్పెన్స్ థ్రిల్లర్"అని అన్నారు. హీరోయిన్ అనన్య నాగళ్ల మాట్లాడుతూ "ఈ సినిమాలో చాలా డిఫరెంట్ క్యారెక్టర్ ప్లే చేస్తున్నాను. కథ, నా క్యారెక్టర్ రెండూ నచ్చాయి. క్యారెక్టరైజెషన్ చాలా కొత్తగా వుంటుంది. ఈ సినిమాతో మంచి విజయం వస్తుందనే నమ్మకం వుంది"అని పేర్కొన్నారు. డైరెక్టర్ రైటర్ మోహన్ మాట్లాడుతూ "ఉత్తరాంధ్ర నేపథ్యంలో జరిగే కథ ఇది. వెన్నెల కిషోర్‌తో పాటు సినిమాలో నటించిన అందరూ ఆ యాసని చాలా చక్కగా ప్రాక్టీస్ చేసి నేర్చుకున్నారు. చాలా నిజాయితీగా చేసిన సినిమా ఇది"అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మాత రామణారెడ్డి, అనీష్ కురివిల్లా, రవితేజ, నాగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామ్ చరణ్ అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్ ఉన్న నటుడు

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా స్టార్ డైరెక్టర్ ఎస్. శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'గేమ్ చేంజర్' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమాను అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మించారు. తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ క్రమంలో దర్శకుడు శంకర్ కొన్ని ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ఈ చిత్రానికి, ఆ పాత్రకు రామ్ చరణ్‌ను ఎంపిక చేసుకోవడానికి గల కారణాన్ని శంకర్ వివరించారు. శంకర్ ఏం చెప్పారంటే... "ఆర్ఆర్ఆర్ రిలీజ్‌కి ముందే ఈ సినిమా చేయాలని రామ్ చరణ్ నిర్ణయం తీసుకున్నారు. ఇందులో రామ్ చరణ్ నటిస్తే బాగుంటుందని దిల్ రాజు భావించారు. నాకు కూడా అదే పర్‌ఫెక్ట్ ఛాయిస్ అనిపించింది. నా కథల్లో యూనివర్సల్ అప్పీల్ ఉంటుంది. కాబట్టి ఓ పెద్ద హీరో అయితే బాగుంటుందని అనుకుని రామ్ చరణ్‌తో ప్రయాణం ప్రారంభించాం. రామ్ చరణ్‌ని చూస్తే.. లోలోపల ఏదో తెలియని శక్తిని అదుపు చేసి పెట్టుకుంటున్నట్టుగా అనిపిస్తుంది. సమయం, సందర్భంగా వచ్చినప్పుడు ఆ శక్తి విస్ఫోటనం చెందుతుందా? అన్నట్టుగా ఉ ంటుంది. మంచి స్క్రీన్ ప్రెజెన్స్ ఉన్న రామ్ చరణ్ ఎలాంటి సీన్ అయినా అద్భుతంగా, అందంగా హ్యాండిల్ చేస్తారు"అని తెలిపారు. ఈ సినిమాలో అవినీతి రాజకీయ వ్యవస్థను ప్రక్షాళన చేసే ఐఏఎస్ అధికారిగా రామ్ చరణ్ కనిపించనున్నారు. ప్రస్తుతం తమన్ సంగీతాన్ని



అందించిన ఈ చిత్రంలోని 'జరగండి', 'రా మచ్చా', 'జానా హైరాన్ సా' పాటలు చార్ట్ బస్టర్‌లుగా నిలిచాయి. నాలుగో పాట అయిన డోప్%ా% ఈనెల 22న విడుదల కానుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన డోప్ ప్రోమో అందరినీ మెప్పించింది.

# యదార్ధ సంఘటనల ఆధారంగా అనుపమ కొత్త మూవీ

**సూపర్ స్టార్ సురేష్ గోపి, అనుపమ పరమేశ్వరన్ ముఖ్య పాత్రల్లో కాస్మోస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై జె.ఫణీంద్ర కుమార్ నిర్మాతగా ప్రవీణ్ నారాయణ దర్శకత్వంలో వస్తున్న చిత్రం జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ(జె.ఎస్.కె). యదార్ధ సంఘటనల ఆధారంగా వాస్తవిక దృక్పథ కోణంలో తీసిన సినిమా ఇది. బైజు సందోష్, మాధవ్, దివ్య పిళ్లయి, అస్కర్ అలీ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు. ఇంటెన్స్ కోర్టు డ్రామాగా ఈ చిత్రాన్ని నిర్మించారు. అనుపమ పరమేశ్వరన్ ఈ సినిమాలో జానకి పాత్రలో నటిస్తోంది. ఈ చిత్రంలో జానకి తనపై జరిగిన అన్యాయాన్ని కోర్టులో ఎలా ఎదుర్కొంది అన్న అంశాన్ని ఇంటెన్స్ డ్రామాగా నిర్మించారు. ఈ కేసును వాదించే లాయర్ పాత్రలో సూపర్ స్టార్ సురేష్ గోపి నటించారు. ఈ సినిమాని ఫిబ్రవరిలో విడుదల చేస్తామని మూవీ మేకర్స్ తెలిపారు.**





EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **PALVAI JANAIAH,** PRINTED AT **R K ART PRINTERS,** H.NO. 1-9-277/23/B, VIDYANAGAR, NALLAKUNTA, HYDERABAD-500044, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 2-1-115/3/16/1, MAMILLAGADDA, SURYAPET-508213,NALGONDA DISTRICT, TELANGANA STATE. **EDITOR : PALVAI JANAIAH,**
**RNI. No: TELTEL/2023/85598,** CELL: 9951241048, EMAIL : srptsurya@gmail.com